కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : శుక్రవారం, 2 ఆగస్టు, 2024
సంపుటి: 14, సంచిక: 119, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## అసెంబ్లీలో బీఆర్ఎస్ ఆందోళన

**మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

ఆడబిడ్డలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారన్న రేవంత్



2

## నల్ల బ్యాడ్జీలతో... సీఎం ఛాంబర్ ముందు బైఠాయింపు

2



రేవంత్ రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాల్సిందే బీఆర్ఎస్ ఎమ్మెల్యేల డిమాండ్

## విడివిడిగా రేషన్ కార్డు... ఆరోగ్యశ్రీ కార్డులు

**ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్‌ఖాన్ పేర్లు గవర్నర్‌కు సిఫారసు**

### జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీ



- ధరణి పేరును భూ మాతగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం
- జంటజలాశయాలకు మల్లన్న సాగర్ నీటి తరలింపు
- రాష్ట్ర ప్రజలందరికి హెల్త్ ప్రొఫైల్‌తో కార్డుల జారీ
- కొత్త రేషన్ కార్డుల జారీకి విధివిధానాలు
- ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ సిఫార్సు
- నిఖత్ జరీన్, సిరాజ్‌కు స్థలంతో పాటు ఉద్యోగాలు
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

హైదరాబాద్ ఆగస్ట్ 1(నిఘా న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కొత్త రేషన్ కార్డుల జారీ విధివిధానాల రూపకల్పనకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు విడిగా ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, అమీర్‌ఖాన్‌ల పేర్లను మరోమారు రెకమండ్ చేస్తూ గవర్నర్‌కు తీర్మానం పంపాలని కేబినెట్ నిర్ణయించింది. అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. దాదాపు రెండు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ధరణి పేరును భూమాతగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సమావేశం ముగిసిన తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. గౌరవెల్లి -మిగతా2లో..



వరద నీరు... సముద్రంలో కలవకుండా

## ప్రాజెక్టులు

**ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నాం**

**సుప్రీం తీర్పుతో సామాజిక న్యాయం గెలిచింది**

**శ్రీశైలంలో కృష్ణమ్మకు జలహారతి పట్టిన చంద్రబాబు**

నంద్యాల ఆగస్ట్ 1(నిఘా న్యూస్) ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీం కోర్టు సమర్థించింది. సామాజిక న్యాయం టీడీపీ సిద్ధాంతం. 2024 ఎన్నికల్లో టికెట్ల విషయంలో సామాజిక న్యాయం పాటించాం. ఈ ప్రభుత్వం అందరిది. అందరికీ న్యాయం జరగాలి. జీరో పావర్టీ కింద ఉన్నపేదలను పైకి తీసుకు రావడమే నా లక్ష్యం. రూ.33 వేల కోట్లు ఖర్చు చేసి పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. దోచుకోవడం, దాచుకోవడం, విధ్వంసం చేయడం వైసీపీ న్కెజం. రెండు నెలల్లో ఏమి చేశారని వైసీపీ అంటోంది. నేనేమి చేశానో ప్రజలకు తెలుసు. సిద్దేశ్వరం దగ్గర కృష్ణానదిపై బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నీటి సమస్య పరిష్కరిస్తా అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా సున్నిపెంటలో నిర్వహించిన 'మన నీరు-మన సంపద' కార్యక్రమంలో -మిగతా2లో..

## ఉద్యోగ నియామకాల్లో వర్గీకరణ అమలు

**అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన**



2



## సీఎంకు స్వీట్లు తినిపించిన... ఎస్సీ ఎమ్మెల్యేలు

2

కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో

## రాక్షసానందం

**కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు**

నాలుగు గంటలు నిలుచున్నా మైక్ ఇవ్వలేదు

రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది

మీడియా సమావేశంలో మండిపడ్డ సబితా రెడ్డి



2



చీఫ్ మినిస్టర్ కాదు...

## రేవంత్ ఓ చిల్లర మినిస్టర్

**పదవులు, విలువల గురించి మాట్లాడే హక్కు నీకెక్కడిది**

**పదవుల కోసం పెదవులు మూసుకున్న చరిత్ర నీది**

**సీఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ కౌంటర్**

హైదరాబాద్ ఆగస్ట్ 1(నిఘా న్యూస్) అసెంబ్లీ సమావేశాలు గురువారం కూడా వాడివేడిగా జరిగాయి. సభలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే అప్పట్లో వైఎస్ వల్ల హరీశ్‌రావు మంత్రి అయ్యారని సీఎం గుర్తుచేశారు. ఈ విషయంపై హరీశ్‌రావు -మిగతా2లో..

తెలంగాణలో...

# మరో కొత్త నగరం

**వృత్తి నైపుణ్యం లేక పోవడంతో ఉద్యోగాలు దొరకడం లేదు**



- సైబరాబాద్‌కు దీటుగా ముచ్చర్ల
- స్కిల్ యూనివర్సిటీతో హెల్త్, స్పోర్ట్ హబ్‌గా మార్పు
- స్కిల్ వర్సిటీ శంకుస్థాపనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2

ఏసిబి వలలో

## ధరణి ఆపరేటర్

**మరో జూనియర్ అసిస్టెంట్**

సంగారెడ్డి, ఆగస్ట్ 1(నిఘా న్యూస్) జిల్లాలోని అమీన్ పూర్ మండల తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహించారు. ధరణి ఆపరేటర్, జూనియర్ అసిస్టెంట్ మన్నె సంతోష్‌లు ఓ రైతుకు పాస్ బుక్ ఇవ్వడానికి డబ్బులు డిమాండ్ చేసి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మెదక్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడకు చెందిన వెంకటేశం యాదవ్ మామ ఇటీవల మృతి చెందాడు. 1ఎకరా 20 గుంటల భూమిని ధరణిలో తన అత్తగారైన జయమ్మ పేరును చేర్చాలని అమీన్‌పూర్ తహశీల్దార్ కార్యాలయంలో వెళ్లాడు. రూ.30 వేలు లంచం ఇవ్వాలని ధరణి ఆపరేటర్ చాకలి అరుణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ మన్నె సంతోష్ డిమాండ్ చేశారు. బాధితుడు వెంకటేశం ఏసీబీ అధికారులను సంప్రదించాడు. అరుణ్, జూనియర్ అసిస్టెంట్ మన్నె సంతోష్ ఇళ్లల్లోనూ సోదాలు చేస్తామన్నారు. వీరిద్దరిని అరెస్ట్ చేసి ఏసీబీ కోర్టులో హాజరుపరుచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ వెల్లడించారు.

స్కిల్ వర్సిటీతో...

## రెండు లక్షల ఉద్యోగాలు

2

**అతి త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం**

అసెంబ్లీలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బిల్లు ఉద్దేశ్యాలను వివరించిన మంత్రి శ్రీధర్ బాబు



వయనాడ్‌లో తవ్విన కొద్దీ...

## బయట పడుతున్న శవాలు

**291కి చేరిన మృతుల సంఖ్య**

మరో 200 మంది గల్లంతయినట్లు వెల్లడి

2



## ఉద్యోగ నియామకాల్లో వర్గీకరణ అమలు

హైదరాబాద్ ఆగస్ట్ 1(నిఘా న్యూస్) ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీం తీర్పును సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. మాదిగ, మాదిగ ఉపకులాల యువకులు 27 ఏళ్లుగా పోరాటం చేశారని రేవంత్‌రెడ్డి అన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో శాసనసభలో సీఎం కీలక ప్రకటన చేశారు. ఇప్పుడు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ వర్గీకరణను అమలు చేసేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకుని వస్తామని అన్నారు. వర్గీకరణ కోసం గతంలో ఇదే శాసనసభలో వాయిదా తీర్మానం ఇచ్చాం. అప్పుడు నాతో పాటు సంపత్‌కుమార్‌ను సభ నుంచి బహిష్కరించారు. గత ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ అంశంపై ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని చెప్పింది. అలా తీసుకెళ్లకుండా మాదిగ సోదరులను మోసం చేసింది. డిసెంబర్ 3, 2023న ప్రజాప్రభుత్వం బాధ్యత తీసుకున్న తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచన మేరకు మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో శాసనసభ్యులు, అడ్వొకేట్ జనరల్ ను ఢిల్లీకి పంపించాం. న్యాయ కోవిదులతో చర్చించి వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలమైన వాదనను కాంగ్రెస్ ప్రభుత్వం వినిపించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. సుప్రీం ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. దేశంలోనే అందరికంటే ముందు భాగాన నిలబడి ఏబీసీడీ వర్గీకరణ చేసే బాధ్యతను తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటిస్తున్నా. ఇప్పుడు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ వర్గీకరణను అమలు చేస్తాం. దీనికి అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి మాదిగ సోదరులకు న్యాయం చేస్తాం. మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు సంపూర్ణంగా సహకరించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను అని సీఎం కోరారు. ఎస్సీ వర్గీకరణకు మాదిగ, మాల ఉప కులాలకు వర్గీకరణకు వాయిదా తీర్మానం ఇస్తే గత ప్రభుత్వం సంపత్ కుమార్‌ను సస్పెండ్ చేసిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

## కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం

హైదరాబాద్ ఆగస్ట్1(నిఘా న్యూస్) కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి విమర్శించారు. ఎంతసేపూ కేసీఆర్‌ను తిట్టడం కాదు.. సమర్థ పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు. శాసనసభలో తాను కనిపిస్తే.. సీఎం రేవంత్‌రెడ్డికి కంటగింపుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణభవన్‌లో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డితో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడుతూ మహిళల పట్ల సీఎం ప్రవర్తించిన తీరుపై విమర్శలు గుప్పించారు. సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని 4 గంటలు నిల్చున్నా కూడా మైక్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'మేం ఇప్పటి వరకు ఎంతోమంది సీఎంలను చూశాం. వైఎస్ఆర్, చంద్రబాబు, కేసీఆర్ మహిళలకు సభలో ఎంతో గౌరవం ఇచ్చేవారు. మహిళలకు అవకాశం ఇవ్వాలని చెప్పేవారు. సభలో 9 మంది మహిళా సభ్యులున్నా మాట్లాడే అవకాశమే రావట్లేదు. ఎస్సీ వర్గీకరణపై మాట్లాడదామనుకుంటే మైకు ఇవ్వలేదు. పార్టీ మారడం పెద్ద నేరమైతే.. ఇప్పుడు కాంగ్రెస్‌లోకి భారాస ఎమ్మెల్యేలు రాలేదా రాహుల్ గాంధీ మిమ్మల్ని నమ్మితే విలీన ఆయన ఐతకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ చేస్తారా నా వల్లే సీఎల్పీ పదవి పోయిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు ఎస్సీ నేతకు సీఎం పదవి ఇవ్వాలని ఆయన ఎందుకు అడగలేదు ఎవరికి లేని ఎమ్మెల్సీ కవిత గురించి ఎందుకు ప్రస్తావించారా? ఆడబిడ్డ అయితే శత్రువు కుమార్తె అయినా జాలి చూపే సమాజం మనది. మమ్మల్ని అవమానించిన తీరును రాష్ట్రమంతా గమనించింది. రాష్ట్రంలో, హైదరాబాద్‌లో మహిళలకు భద్రత కరువైందని సబిత అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మేం ముగ్గురం మహిళా ఎమ్మెల్యేలం సభలో నిల్చొని ఉంటే.. అయ్యో పాపం అనాల్సింది పోయి.. కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం కనిపించిందని సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఎనిమిది నెలలు అవుతోంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్యం, ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన, సోనియా నాయకత్వం అని ఊదరగొడుతున్నారు. ఎన్నికలకు ముందు ప్రజా పాలన అంటే ఎలా ఉంటుందో మార్పు తీసుకొస్తారన్న నమ్మకంతో ఆడబిడ్డలందరూ కాంగ్రెస్‌కు ఓటేశారు. గ్యాస్ సబ్సిడీ, మహిళలకు నెలకు రూ. 2500 వంటి హామీలకు ఆడబిడ్డలు ఆకర్షితులై గెలిపించారు. కానీ రాష్ట్రంలో ఏం జరుగుతుందని రోజు ఉదయం లేస్తే ఏ టీవీలో ఏం వార్త కనిపిస్తుందో, ఏ పేపర్‌లో ఏ వార్త చదవాల్సి వస్తుందో అని అమ్మాయిలు తల్లిదండ్రులు వణికిపోతున్నారు. మహిళల వరీద జరుగుతున్న అత్యాచారాలపై మొన్న అసెంబ్లీలో మాట్లాడిన 48 గంటల్లోపే హైదరాబాద్ నగరంలో ఐదుగురిపై అత్యాచారం జరిగింది. కానీ ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. కనీసం ప్రభుత్వం నుంచి స్పందన లేదు అని సబిత ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు. అత్యాచార ఘటనలపై మాట్లాడదామని ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు అంటే నాలుగున్నర గంటలు నిలిచి ఉంటే కూడా కనీసం మైక్ ఇవ్వడానికి భయపడుతున్నారు. ఎందుకు ముఖ్యమంత్రికి భయం. ఆడబిడ్డలకు మైక్ ఇస్తే వాస్తవం మాత్రమే మాట్లాడుతారు. తిమ్మినిబమ్మిని చేసే శక్తి మాకు లేదు. కానీ ఇవాళ మేం నిల్చుంటే కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం కనిపించింది. ఆశ్చర్యమేసింది. ఒక్కరు కూడా అవమానంగా ఫీల్ కాలేదు వారి రాక్షసానందం చూస్తే బాధ అనిపించింది అని సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

## సీఎంకు స్వీట్లు తినిపించిన... ఎస్సీ ఎమ్మెల్యేలు

హైదరాబాద్ ఆగస్ట్1 (నిఘా న్యూస్) ఎస్సీ వర్గీకరణను ఆమోదించి న్యాయం చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ ప్రకటన చేసిన దరిమిలా పలువురు ఎస్సీ ఎమ్మెల్యేలు సిఎంను అభినందించారు. ఆయన ఛాంబర్‌లో కలిసి స్వీట్లు తినిపించారు. మంత్రి దామోదర రాజనర్సింహ, కడియం శ్రీహరి తదితరులు కలసి అభినందించారు. ఎస్సి వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉపకులాల యువకులు 27 ఏళ్లుగా పోరాటం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణ కోసం తాను, సంపత్ వాయిదా తీర్మానం కూడా ఇచ్చామని, వాయిదా తీర్మానాన్ని ఇచ్చిన మమ్మల్ని సభ నుంచి బహిష్కరించారని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో శాసన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. గత ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ అంశంపై ప్రధాని నరేంద్ర మోడీ వద్దకు అఖిలపక్షం తీసుకెళ్తామని చెప్పిందని, కానీ కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకు పోకుండా మోసం చేసిందని దుయ్యబట్టారు. సుప్రీంకోర్టులో ఎస్సి వర్గీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించిందన్నారు. ఎస్సి వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని ప్రశంసించారు.

# విడివిడిగా రేషన్ కార్డు... ఆరోగ్యశ్రీ కార్డులు

మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టు పెండిరగ్ పనులు పూర్తి చేయడానికి రూ.437 కోట్లు విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అసెంబ్లీలో శుక్రవారం జాబ్ క్యాలెండర్ ప్రకటించ బోతున్నట్లు వెల్లడిరచారు. ఎన్నికల మేనిఫెస్టోలని అంశాలను తప్పక నెరవేరుస్తాం అన్నారు. క్రీడాకారులు ఈషాసింగ్, నిఖత్ జరీన్, సిరాజ్‌కు ఒక్కొక్కరికీ 600 గజాల చొప్పున హైదరాబాద్‌లో ఇంటి స్థలం, నిఖత్ జరీన్, సిరాజ్‌కు గ్రూప్%-%1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. విధుల్లో చనిపోయిన రాజీవ్ రతన్ కుమారుడికి మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం, మరో అధికారి మురళి కుమారుడికి గ్రూప్%-%1 ఉద్యోగం ఇవ్వనున్నట్లు వెల్లడిరచారు. ఇద్దరు ఎమ్మెల్సీల నియామకంపై గవర్నర్‌కు మళ్లీ ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించాం. కోదండరాంరెడ్డి, అవిరీర్ ఖాన్ పేర్లను మరోసారి గవర్నర్‌కు పంపిస్తాం. నిజాం చక్కెర పరిశ్రమ పునరుద్ధరణకు, హైదరాబాద్‌లో మూసీ సుందరీకరణకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలను హైదరాబాద్ జంట జలాశయాలకు తరలిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. కొత్త రేషన్ కార్డుల జారీకి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాల రూపకల్పనకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన రేషన్ కార్డుల జారీ విధివిధానాల సబ్ కమిటీ ఏర్పాటు కానుంది. రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు విడివిడిగా ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జీహెచ్‌ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ కమిటీలో సభ్యులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క వ్యవహరించనున్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది నిర్దిష్టమైన కాల వ్యవధిలో ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు జాబ్ క్యాలెండర్‌ను కేబినెట్ ఆమోదించింది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నెల 2వ తేదీన అసెంబ్లీ వేదికగా జాబ్ క్యాలెండర్ ప్రకటించబోతున్నట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కేరళలో వయనాడ్‌లో భారీ వర్షాలతో పాటు కొండచరియలు విరిగిపడి చాలా మంది చనిపోయారు. కేరళలో జరిగిన విషాదంపై తెలంగాణ కేబినేట్ సంతాప తీర్మానం ఆమోదించింది. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేసింది. ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు ముందుకు వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డుల జారీతో పాటు రాష్ట్ర ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్‌తో హెల్త్ కార్డులను జారీ చేయాలని కేబినెట్ చర్చించింది. దీనికి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేసేందుకు రెవెన్యూ శాఖ మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి, సివిల్ సప్లయిస్ మంత్రితో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. త్వరలోనే అర్హులైన పేదలందరికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని మంత్రి ప్రకటించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన కుడి, ఎడమ కాల్వలు పూర్తి చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దాదాపు రెండు వేల ఎకరాల భూసేకరణ చేపట్టేందుకు అవసరమయ్యే నిధులతో సవరణ అంచనాలను రూపొందించాలని నిర్ణయం తీసుకుంది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. రెండో విడతగా చెల్లించాల్సిన బకాయిల చెల్లింపులకు ఆమోదం తెలిపింది. అవసరమైతే ఇథనాల్, విద్యుత్తు ఉత్పత్తికి అక్కడి ఫ్యాక్టరీల్లో ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని చర్చించింది. శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘానికి ఆ బాధ్యతలు అప్పగిం చింది. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటిని శామీర్‌పేట చెరువు నింపి, అక్కడి నుంచి హైదరాబాద్‌లో ఉన్న జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు తరలించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 15 టీఎంసీలను తరలించి, అందులో 10 టీఎంసీలతో చెరువులు నింపి, మిగతా నీటిని హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వినియోగించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# తెలంగాణలో మరో కొత్త నగరం

రంగారెడ్డి ఆగస్ట్ 1(నిఘా న్యూస్) తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త నగరాన్ని నిర్మించనుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గత పాలకులు హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌ను నిర్మిస్తే.. బెగరికంచను నాలుగో సిటీగా ఈ ప్రభుత్వం నిర్మించనుందని చెప్పారు. ఈ ప్రాంతాన్ని హెల్త్, స్పోర్ట్, ఇతర కంపెనీలకు హబ్‌గా మారుస్తామన్నారు. అనేక పరిశ్రమలను ఇక్కడి తీసుకొస్తామని ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో 57 ఎకరాల్లో రూ.150 కోట్ల వ్యయంతో వర్సిటీ నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం విలువైన భూముల్ని ప్రభుత్వానికి ఇచ్చారని, ఇక్కడ వర్సిటీ నిర్మించి అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందిస్తామని చెప్పారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించి.. ఉద్యోగం కల్పించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణ సమాజం ఎదుర్కొన్న ప్రధాన సమస్య నిరుద్యోగమని, పట్టభద్రులైన వారిని ఈ స్కిల్ యూనివర్సిటీ ద్వారా నైపుణ్యం కలిగిన వ్యక్తులుగా మార్చనున్నట్లు చెప్పారు. ఔటర్ రింగ్‌రోడ్డు, ఎయిర్ పోర్టుతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయని, రంగారెడ్డి జిల్లాలో భూముల విలువ పెరిగిందని సీఎం అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ హయాంలో ఓఆర్‌ఆర్ నిర్మించడం వల్లే ఈ ప్రాంతంలో భూముల ధరలు పెరిగాయన్నారు. రైతుల




త్యాగాలకు ఫలితం ఉండాలంటే ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌కు బాట వేస్తామన్నారు. స్కిల్ యూనివర్శిటీకి భూమి ఇచ్చిన వారికి ధన్యవాదాలు తెలిపారు. సాంకేతిక నైపుణ్యాలు పెంచుకుని ప్రపంచంతో యువతతో పోటీ పడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. వృత్తి నైపుణ్యం లేక పోవడంతో పట్టాలు ఉన్నా ఉద్యోగాలు దొరకడం లేదన్న రేవంత్ దేశానికి ఆదర్శంగా నిలపాలనే ఉద్దేశంతో స్కిల్ వర్సిటీ రూపకల్పన చేసినట్టు తెలిపారు. ఏడాదికి రూ.50వేలు నామ మాత్రపు ఫీజుతో కోర్సుల శిక్షణ అందించనున్నట్లు సీఎం రేవంత్ వివరించారు. అవసరమైతే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ పిల్లలకు ఫీజు రీయింబర్స్ మెంట్ ద్వారా ఉచితంగా అందిస్తామని అన్నారు.

# వరద నీరు సముద్రంలో కలవకుండా ప్రాజెక్టులు

మొదటి పేజీ తరువాయి



ఆయన మాట్లాడుతూ సుప్రీం తీర్పుపై స్పందించారు. సామాజిక న్యాయం, దామాషా ప్రకారం ప్రతి వర్గానికి న్యాయం చేయడం తెదేపా సిద్ధాంతం. గతంలో వర్గీకరణకు సంబంధించి ఏబీసీడీలుగా కేటగిరీ తీసుకొచ్చాను. అందరికీ న్యాయం జరగాలి. ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు కూడా అలాగే చేశాం. ఈ ప్రభుత్వం అందరిది.. వీరీ అందరివాడిగా ఉంటా అని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టులను పట్టించుకున్న పాపాన పోలేదని సీఎం విమర్శించారు. ప్రాజెక్టులకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత తనదని చెప్పారు. సంపద సృష్టితో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శ్రీశైలాన్ని దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తామని చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం నాడు శ్రీశైలంలో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా సున్నిపెంటలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం ప్రసంగించారు. ఏపీకి మంచి రోజులొచ్చాయని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలు మంచిగా ఉండాలని భ్రమరాంబ మల్లికార్జున స్వామిని కోరుకున్నానని చెప్పారు. జూలైలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం, జల హారతి ఇవ్వడం సంతోషమని తెలిపారు. రాయలసీమను సస్యశ్యామలం చేయడం ఎన్టీఆర్ కల అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. రాయలసీమకు నీళ్లు ఇచ్చిన తర్వాతనే తెలుగు గంగ నుంచి చెన్నైకి నీళ్లు తీసుకెళ్లాలని దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చెప్పారని గుర్తుచేశారు. రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.12 వేల కోట్లు ఖర్చు చేశాను. కానీ మాజీ సీఎం జగన్ కేవలం రూ. 2వేల 11 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. జగన్ పాలనలో జనం భయంతో బతికారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జనం స్వేచ్ఛగా ఉన్నారు. ఎన్నికల్లో చాలా హామీలు ఇచ్చాను. కానీ ఖజానా ఖాళీ అయింది. మరో రెండు, మూడు రోజుల్లో నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టులు నిండుతాయి. వరద నీరు సముద్రంలో కలవకుండా ప్రాజెక్టులకు తరలించేలా ప్రణాళికలు రూపొందించి రాయలసీమను రత్నాల సీమ చేస్తా.. ఇది సాధ్యం అవుతుందని అనవారు. వైసీపీ పాలనలో రాయలసీమ రాళ్ల సీమగా మారింది. నీరు ఉంటే సంపద సృష్టిస్తాం. సంపద ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. దీని వల్ల పేదరికం పోతుంది. యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తాం అని సీఎం చంద్రబాబు తెలిపారు. శ్రీశైలం మండలం యువత అమెరికాలో ఉద్యోగం పొందేలా స్కిల్స్ నేర్పిస్తామని అన్నారు. అంతకు ముందు శ్రీశైలం జలాశయం వద్ద కృష్ణమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు జలహారతి ఇచ్చారు. 'ప్రాణికోటి జీవనాధారమైన జలాలను ఇచ్చే నదులని దేవతలుగా భావించి పూజించే సంస్కృతి మనది. నిండుకుండలా ఉన్న శ్రీశైలం జలాశయం వద్ద కృష్ణమ్మకు జలహారతిని ఇవ్వడం ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని ఇచ్చింది. సమృద్ధిగా కురుస్తున్న వర్షాలు రైతుల కళ్లలో ఆనందం నింపుతున్నాయి. ఇది రాష్ట్రానికి శుభసూచకం అంటూ చంద్రబాబు స్పందించారు. ఈ సందర్భంగా నీటి వినియోగదారు సంఘాలతో చంద్రబాబు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అసెంబ్లీలో బీఆర్ఎస్ ఆందోళన

హైదరాబాద్ ఆగస్ట్ 1(నిఘా న్యూస్) బీఆర్ఎస్ సభ్యుల ఆందోళనతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఎస్సీ వర్గీకరణపై సిఎం రేవంత్ ప్రకటన చేస్తుండగానే ఈ ఆందోళన కొనసాగించారు. అనంతరం హరీష్ రావు మాట్లాడిన తరవాత వాకౌట్ చేసి వెళ్లి పోయారు. తరవాత స్పీకర్ ఛాంబర్ ఎదుట ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ సభ్యులను మార్షల్స్ బయటకు తీసుకొచ్చారు. మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయన క్షమాపణ చెప్పాల్సిందే నంటూ శాసనసభ ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. ఈ క్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్‌తో పాటు ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, అనిల్ జాదవ్‌లను పోలీస్ వాహనంలో స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో వారు 'సీఎం డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. మరోవైపు, శాసనసభలో స్పీకర్ పోడియం ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన వీడియోలు లీక్ కావడంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో వీడియోలు తీయాలంటే స్పీకర్ అనుమతి ఉండాలి. ఈ వీడియోలు సోషల్ వీరీడియాలో ప్రత్యక్షం కావడంతో ఆయన వీడియో తీసిన వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని అవమానించారని ఇవాళ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ప్రతిపక్షం ఎందుకు ఇలా వ్యవహరిస్తుందో తెలవడం లేదన్నారు. పూర్తిగా నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్న ప్రతిపక్షాన్ని చూస్తాన్నామన్నారు. మహిళలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.

# స్కిల్ వర్సిటీతో రెండు లక్షల ఉద్యోగాలు

హైదరాబాద్ ఆగస్ట్ 1(నిఘా న్యూస్) అతి త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. స్కిల్ వర్సిటీ ద్వారా రాబోయే రోజుల్లో 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు. శాసనసభలో 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' బిల్లును మంత్రి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండు లక్షల ఉద్యోగాలు కల్పించినా మరో 20 లక్షల మంది ఉపాధి కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. ప్రభుత్వ పరంగా అందరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదు. గ్రాడ్యుయేట్లలో పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు కొరవడ్డాయి. వారిలో స్కిల్స్ పెంపుపై పారిశ్రామిక వేత్తలు, వీసీలు, విద్యార్థులతో చర్చించాం. 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' స్థాపనకు ప్రతిపాదిస్తున్నాం అని అన్నారు. విదేశాలకు వెళుతున్న విద్యార్థులు సరైన స్కిల్స్ లేక పోవడంతో రాణించలేకపోతున్నారని, అది గమనించి సిఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారని అన్నారు. అన్ని కోర్సులు 50 శాతం ప్రాక్టికల్ కాంపోనెంట్ కలిగి ఉంటాయి. నైపుణ్యాలు, ఉపాధి అంతరాల పరిష్కారం కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ఉపాధి కల్పిస్తుంది. రాష్ట్ర ఆర్థిక వృద్ధిని పెంచుతుంది. రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమల స్థాపనకు ఊతమిస్తుంది. 2024%-%25 సంవత్సరంలో 2వేల మంది విద్యార్థులకు వచ్చే ఏడాది 10వేల మందికి శిక్షణ ఇస్తాం. ముచ్చర్లలో స్కిల్ వర్సిటీ కోసం శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయబోతున్నాం అని మంత్రి తెలిపారు. నిరుద్యోగులు, యువతలో స్కిల్స్ పెంపుపై పారిశ్రామికవేత్తలు, వీసీలు, విద్యార్థులతో చర్చించామని రాష్ట్రంలో 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ' స్థాపనకు ప్రతిపాదిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. నైపుణ్యాలు, ఉపాధి అంతరాల పరిష్కారం కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో 4 వేల ఎకరాల్లో నగరం రూపుదాలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడారు. రాజధానిలో మరో నూతన నగరం నిర్మిస్తామని చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ఇలా 3 నగరాలున్నాయని ముచ్చర్ల నాలుగో నగరంగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. అక్కడ ఆరోగ్య, క్రీడా హబ్స్‌తో పాటుగా మెట్రోతో అనుసంధానిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకూ పలు రంగాలపై నూతన విధానాలు రూపొందిస్తామని సీఎం స్పష్టం చేశారు. ముచ్చర్లలో ఏర్పాటు చేసే నగరంలో వైద్య సేవల నుంచి ఉపాధి వరకూ అన్నీ లభించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు.

## చీఫ్ మినిస్టర్ కాదు... రేవంత్ ఓ చిల్లర మినిస్టర్

మొదటి పేజీ తరువాయి

కౌంటర్ ఎటాక్ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అనాడు నాకు మంత్రి పదవి ఎవరి భిక్ష వల్లనో రాలేదు. సోనియా గాంధీ కోరిక మేరకు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేరాము తప్ప పదవుల కోసం కాదు. నాకు మంత్రి పదవి వచ్చినపుడు టీఆర్ఎస్‌లోనే ఉన్నావ్, ఆ ఊరేగింపులోనూ ఉన్నావు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేసినప్పుడు కూడా నా వెనకే ఉన్నావ్, నిక్కి నిక్కి చూశావ్. ఇదంతా నీ కళ్ల ముందు జరిగిందే. కానీ ఇవేమి తెలియనట్లు చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నావు. పదవులు, విలువల గురించి మాట్లాడే హక్కు నీకెక్కడిది రేవంత్ రెడ్డి. తెలంగాణ ఉద్యమంలో పదవులను గడ్డి పోచలుగా త్యజించిన చరిత్ర మాది. పూటకో పార్టీ మారిన రాజకీయ చరిత్ర నీది. పదవుల కోసం పెదవులు మూసుకున్న చరిత్ర నీది. ముఖ్యమంత్రి అయినప్పటికీ హుందాగా ప్రవర్తించడం లేదు. చీఫ్ మినిస్టర్‌గా కాకుండా, చిల్లరగా మాట్లాడే చీప్ మినిస్టర్‌గా వ్యవహరిస్తున్నావు' అని హరీష్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ రాజకీయాలు రోజుకో పరిణామం హీటెక్కిపోతున్నాయి. అసెంబ్లీ సమావేశాలు మొదలుకుని గురువారం వరకూ ఎలా జరుగుతున్నాయో గమనిస్తున్నాం. ఒకరోజు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు మరో రోజు మాజీ మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు ఇలా ఒక్కొక్కరిపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఓ రేంజిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ వేదికగా టార్గెట్ చేస్తూ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పెద్ద మాటల యుద్ధమే నడుస్తూ వస్తోంది. సీనియర్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని టార్గెట్ చేస్తూ సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు మాట్లాడరన్నది బీఆర్ఎస్ ప్రధాన ఆరోపణ. 'కాంగ్రెస్‌లో అన్ని పదవులు అనుభవించి అధికారంలో లేక పోయేసరికి పార్టీ మారుతారా..? అయినా ఏ ముఖం పెట్టుకుని వచ్చారు అని సభలో సీఎం తీవ్ర అవమానకరంగా మాట్లాడారని సబిత మీడియా వేదికగా భావోద్వేగానికి లోనయ్యారు.

## వయనాడ్‌లో తవ్విన కొద్దీ... బయట పడుతున్న శవాలు

వయనాడ్ ఆగస్ట్ 1(నిఘా న్యూస్) కేరళలోని వయనాడ్ జిల్లాలో ప్రకృతి సృష్టించిన విలయంలో మృతుల సంఖ్య 291కి చేరింది. మరో 200 మంది అచూకీ గల్లంత్కెనట్లు అధికారులు తాజాగా అంచనా వేశారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు చెబుతున్నారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కొండచరియలు విరిగిపడటంతో ముండక్కై, చూరాల్‌మల ప్రాంతాలు ఆనవాళ్లు లేకుండాపోయిన సంగతి తెలిసిందే. వందలాది గృహాలు నేలమట్టమయ్యాయి.ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బురద తొలగిస్తున్నకొద్దీ శవాలు బయపడుతున్నాయని సహాయక బృందాలు చెబుతున్నాయి. గత మూడు రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల తాళ్ల సాయంతో తాత్కాలిక వంతెనలను నిర్మించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కేరళలోని చాలా పర్వతాల వాలు 20 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటుంది. దీనివల్లే ప్రమాదతీవ్రత అధికంగా ఉన్నట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు. విరిగిపడిన కొండచరియల శిథిలాలు నదిలో 8కి.వీరీ మేర కొట్టుకెళ్లినట్లు తెలిపారు.

### వయనాడ్‌లో పర్యటించిన రాహుల్, ప్రియాంక

కేరళలో సంభవించిన ప్రకృతి విపత్తు వందలాది మందిని బలి తీసుకొంది. ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చింది. బాధితులను పరామర్శించేందుకు కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, ప్రియాంకలు వయనాడ్ ను సందర్శించారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పర్యటించారు. ఆయనతో పాటు ప్రియాంక గాంధీ వెళ్లారు. అక్కడ నెలకొన్న పరిస్థితి చూసి ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులతో కాంగ్రెస్ నేతలు మాట్లాడారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత భయంకరమైన విషాద ఘటన వయనాడ్‌లో చోటు చేసుకొంది. ప్రజలు తమ ఇళ్లు, కుటుంబ సభ్యులను కోల్పోవడం బాధాకరం. ఇలాంటి సమయంలో వారిని ఏ విధంగా ఓదార్చాలో తెలియడం లేదు. నా తండ్రి చనిపోయినప్పుడు ఎలా బాధపడ్డానో.. ఈరోజు అలాగే అనిపిస్తోంది అంటూ భావోద్వేగానికి గురయ్యారు.

## నల్ల బ్యాడ్జీలతో... సీఎం ఛాంబర్ ముందు బైఠాయింపు

హైదరాబాద్ ఆగస్ట్1(నిఘా న్యూస్) బీఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవమానకరంగా వ్యాఖ్యలను చేశారని నిరసిస్తూ అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేశారు. సీఎం ఛాంబర్ ఎదుట ధర్నా చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేశారు. మహిళలను అవమానపరచిన సీఎం రేవంత్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలతో అసెంబ్లీలో వెల్‌లో బ్కెఠాయించగా మర్షల్ వారిని అసెంబ్లీ వెలుపలకు తీసుకువచ్చారు. అనంతరం పోలీసులు వాహనంలో అసెంబ్లీ నుంచి తరలించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, పద్మారావు గౌడ్‌తో పాటు ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అనిల్ జాదవ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురి సభ్యులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ శాసనసభలో విపక్షం గొంతునొక్కారన్నారు. ఎన్నిసార్లు కోరినా స్పీకర్ మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇన్ని ఆంక్షలు లేవని, తెలంగాణ ఉద్యమంలో లేని ఆంక్షలు శాసనసభలో చూడడం దురదృష్టకరమన్నారు. ఇవాళ ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోయిందన్నారు. ముఖ్యమంత్రి ఆడబిడ్డలకు క్షమాపణలు చెప్పాల్సిందేనని.. విడిచిపెట్టేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# హబ్సిగూడలో కార్పొరేటర్ పర్యటన



**హబ్సిగూడ, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ లో చేపట్టవలసిన అభివృద్ధి పనులను అధికారులతో కలిసి హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ గురువారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మధుర నగర్ పార్క్ లో పచ్చదనం పెంపొందించడం కోసం గార్డెనింగ్, చెట్లపెంపకం, గురించి అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా రామంతపూర్ ప్రధాన రహదారిలో రోడ్డు డివైడర్ మధ్యలో చెట్ల కుండీలు ఏర్పాటు చేయాలని ఎల్ బి నగర్ జోన్ యుబిడి డిప్యూటీ డైరక్టర్ చంద్రశేఖర్, యబిడి ఎఈ నర్సింహ్మారావు లకు తెలియజేశారు. అనంతరం కామాక్షిపురం, వెంకటరెడ్డి నగర్ లో డ్రైనేజీ సమస్య ఉందని తెలపడంతో హెచ్ఎండబ్లుఎస్ ఎఈ రవీందర్ ను కలిసి పనులను పరిశీలించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, కల్మకల లింగం,అంజిరెడ్డి, మల్లేష్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో రోడ్డు ఆక్రమణల తొలగింపు



**ఉప్పల్, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నల్లచెరువు వరకు వరంగల్ జాతీయ రహదారికి ఇరు వైపులా రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్న పలు ఆక్రమణలను ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు గురువారం తొలగించారు. ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వెంకటరమణ, సురేష్ ఆధ్వర్యంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు తొలగించారు. రోడ్డు నాక్రమించుకొని వ్యాపారం చేయడం వల్ల అన్నిత్యం ట్రాఫిక్ కు అవాంతరాలు ఏర్పడుతున్నాయి. ఆక్రమణలు తొలగించే సమయంలో పలు పార్టీల నాయకులు అధికారులపై ఒత్తిడి వచ్చినప్పటికీ యధావిధిగా తొలగింపు కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఉప్పల్ రింగ్ రోడ్ నుండి నల్లచెరువు వరకు వరంగల్ రహదారి రోడ్డు కిరువైపులా ఆక్రమించుకొని వ్యాపారాలు చేసే సహించే లేదని పేర్కొన్నారు. రోడ్డు నాక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తే ట్రాఫిక్ కు అవాంతరాలు ఏర్పడు తున్నాయని పేర్కొన్నారు.

# సబితారెడ్డికి ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి

### గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య



**గోల్నాక, ఆగస్ట్ 1 (నిఘా న్యూస్):** శాసనసభ సాక్షిగా బిఆర్ఎస్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు అనుచిత, అగౌరవ వాక్యలు చేయడం పట్ల గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ తీవ్రంగా ఖండించారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ మహిళలంటే కాంగ్రెస్ పార్టీకి కనీస గౌరవం లేకుండా పోయిందన్నారు. ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తున్నందుకే బిఆర్ఎస్ మహిళా శాసనసభ్యులను సీఎం, డిప్యూటీ సీఎంలు టార్గెట్ చేశారని ఆమె ఆరోపించారు. మహిళా శాసనసభ్యుల పట్ల గౌరవంగా మాట్లాడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలే తగిన బుద్ధి చెప్తారన్నారు. శాసనసభ్యులు సబితా ఇంద్ర రెడ్డి, సునీత లక్ష్మారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు అసెంబ్లీ వేదికగా వారికి క్షమాపణ చెప్పాలని కార్పొరేటర్ డిమాండ్ చేశారు. అలాగే చేసిన వాఖ్యలను వారు ఉపసంహరించుకోవాలని కోరారు.

# పరిసరాలను శుభ్రంగా ఉండాలి: పిఓ ఇంద్రసేన



**కూకట్ పల్లి, ఆగస్ట్ 1 (నిఘా న్యూస్):** పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని కూకట్పల్లి యూసిడి సర్కిల్ పిఓ ఇంద్రసేన తెలిపారు. కూకట్ పల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ కాలనీలో ఇంటింటికి తిరిగి దోమల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దోమకాటు ద్వారా వివిధ రకాల వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, నీటిలో పెరిగే దోమలను పిల్లదశలోనే నిర్మూలించాలని వివరించారు. నీటి నిలువలు, పాడైపోయిన డ్రమ్ములు, సిమెంటు తొట్టెలు, కుండీలు, కూలర్లు, పూల కుండల్లో నీటి నిల్వలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అధ్యక్షులు చంద్రారెడ్డి, సి.ఓ.సుజాత, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులు పద్మావతి శోభారాణి, రేణుక ఆర్పీలు పాల్గొన్నారు.

# అనాధల సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తండి

### ఎమ్మెల్యే సాంబ శివరావుకు అనాధల సంఘం అధ్యక్షుడు వెంకటయ్య విజ్ఞప్తి



**హైదరాబాద్, ఆగస్ట్ 1 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో అనాధలకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సంబంధించిన పెండింగ్ ఫైల్స్ తోపాటు కొత్తగా డిమాండ్లని ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మాట్లాడి సీఎం రేవంత్ రెడ్డి, సభ దృష్టికి తీసుకెళ్లి అనాధలకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే సాంబశివరావును కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలంగాణ అనాధ హక్కుల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బొక్క వెంకటయ్య తెలిపారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందించి సీఎం, సభ దృష్టికి తీసుకెళ్లి అనాధలకు న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అనాధల హక్కులకు, వారి ప్రాణాలకు, వారి వంశపరంగా వచ్చిన, వారి సమస్యలపైన తాను దాదాపు 2000 సంవత్సరం నుండి శాంతియుతంగా ఉద్యమాలు చేసి అనేక జీవోలను ప్రభుత్వం ద్వారా తీయించి వారికి రక్షణ కల్పిస్తున్నానన్నారు. గత సీఎం కెసిఆర్ ఒక సబ్ కమిటి వేసి ఈరోజు, రేపు అంటూ అనేక మీటింగ్స్ పెట్టి దేశంలోనే ఎక్కడ లేని విధంగా ప్రత్యేక బడ్జెట్, ప్రత్యేక స్కూల్లు, ప్రత్యేక కాలేజిలు, ప్రత్యేక క్యాంపస్ లు ఏర్పాటు చేస్తామని చెప్పి దాదాపు తొమ్మిది సంవత్సరాలు ఏమీ చేయలేదన్నారు. చాలాచోట్ల అనాథల్ని మర్డర్లు, మానభంగాలు చేయడమేగాక వారికి వంశ పారంపర్యంగా వచ్చిన ఆస్తులను దక్కనీయకుండా కబ్జాలు చేస్తూ, వారి భూమి వద్దకు పోతే కొట్టి, తప్పుడు కేసులు పెట్టి రిమాండ్ చేస్తున్నారని ఎమ్మెల్యేకు వివరించినట్లు తెలిపారు.

# పోస్టుమార్టం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి: బిఆర్ఎస్



**మోత్కూరు, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** మోత్కూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రి గా చేయాలని,అదే విధంగా పోస్ట్ మార్టం కేంద్రం ను ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మోత్కూరులో 30 పడకల ఆసుపత్రి, పోస్ట్ మార్టం కేంద్రం ఏర్పాటుకై తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహశీల్దారుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇక్కడి ప్రజలకు ప్రమాదవశాత్తు ఏ చిన్న గాయపడ్డా ఏదైనా పాము,తేలు (విషసర్పాలు) కరిచినచో మెరుగైన వైద్యం లేక 42 కి.మీ దూరంలో ఉన్నా జిల్లా కేంద్రమైన భువనగిరికి వెళ్ళవలసి వస్తుందన్నారు.తద్వారా ఇక్కడ నుంచి భువనగిరి వెళ్లాలంటే సుమారుగా గం.న్నర సమయం పడుతుందని ప్రజలు అరచేతి ప్రాణాలతో ప్రయాణం చేయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు.ఇక్కడున్నా ప్రజలు ఏదైనా అకాల మరణం పొందితే పోస్ట్ మార్టం సౌకర్యం లేక 50 కి.మీ .దూరంలో రామన్నపేట వెళ్ళవలసి వస్తుందన్నారు. ప్రజల సౌకర్యం కొరకు 30 పడకల ఆసుపత్రి తోపాటు పోస్ట్ మార్టం సౌకర్యం చేసినట్లయితే మోత్కూరుతో పాటు, గుండాల, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు, తిరుమలగిరి, దేవరుప్పుల, నార్కట్ పల్లి మండలాలకు మంచి సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన జిల్లా నాయకులు కళిమేల నర్సింహ్మా, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్య గిరి, స్థానిక బీసీ నాయకులు గంజి రాములు, గుంటి ఆనందం,నాగప్ప, ముత్తయ్య, నరేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు పీపి గా లక్ష్మీనారాయణ



**శ్రీకాకుళం, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** రాష్ట్ర చరిత్రలో మొదటి సారిగా బీసీ సామాజికవర్గానికి చెందిన న్యాయవాది రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్(పీపీ)గా నియమితు లయ్యారు. న్యాయవాది మెండ లక్ష్మీనారాయణను పీపీగా నియమిస్తూ న్యాయశాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శి సునీత బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున హైకోర్టులో ప్రాసిక్యూషన్లు,క్రిమినల్ కేసుల అప్పీళ్ల విచారణ,తదితర కేసుల్లో పీపీ హోదాలో లక్ష్మీనారాయణ వాదనలు వినిపిస్తారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి చూసినా బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఈ పదవిలో నియమించడం ఇదే తొలిసారి. గతంలోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు అత్యున్నతస్థాయి పోస్టుల భర్తీలో ఎంతో ప్రాధాన్యం ఇచ్చిన తెదేపా ప్రభుత్వం ఈసారీ అదే సంప్రదాయాన్ని కొనసాగించింది. పోలినాటి వెలమ(బీసీ) సామాజికవర్గానికి చెందిన లక్ష్మీనారాయణను కీలకమైన పోస్టులో నియమించడమే అందుకు నిదర్శనం. వ్యవసాయం కుటుంబం నుంచి లక్ష్మీనారాయణది శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం చిన్నతుంగాం పంచాయతీ పరిధిలోని కృష్ణచంద్రాపురం గ్రామం. తల్లిదండ్రులు తవిటమ్మ, కృష్ణమ్మ. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన లక్ష్మీనారాయణ టెక్కలిలో డిగ్రీ, విజయనగరం లో బీఈడీ, ఆంధ్ర వర్సిటీలో ఎల్ఎల్బీ, నాగార్జున వర్సిటీలో ఎమ్మెస్సీ, ఉస్మానియాలో ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. 2009లో న్యాయవాదిగా బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. 2014–19 మధ్య ప్రత్యేక సహాయ పీపీగా పనిచేశారు.

# రామంతపూర్ లో రేవంత్, భట్టిల శవయాత్ర





**రామంతపూర్, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** రామాంతపూర్ డివిజన్ మెయిన్ రోడ్ హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ దగ్గర ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న ఆధ్వర్యంలో సీఎం,డిప్యూటీ సీఎం ల దిష్టిబొమ్మ దహనం చేసి శవయాత్ర నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళా నేతలపై ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. నిండు శాసనసభలో సీఎం, డిప్యూటీ సీఎంలు మహిళల పట్ల అత్యంత అవమానకరంగా ప్రవర్తించారు. వారి ప్రవర్తన తెలంగాణ మహిళలందరికీ ఆశ్చర్యానికి గురిచేసిందని. వెంటనే సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి లకు సీఎం, డిప్యూటీ సీఎం లు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని తెలిపారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి లు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కూడా ఎంతో హుందాగా, ప్రజలకు సేవ చేసే గుణం వారిదని అన్నారు. అలాంటి మహిళ నేతలను ఇంత చులకనగా మాట్లాడటం సిగ్గు చేటని కాంగ్రెస్ నాయకులు చేసిన ఈ వ్యాఖ్యలు వారిద్దరిపై మాత్రమే కాదు మొత్తం మహిళలపై వారికున్నా చులకన భావాన్ని తెలియ జేస్తుందన్నారు. ఖచ్చితంగా మహిళలంతా కాంగ్రెస్ నేతల వ్యవహార శైలిని గమనిస్తున్నారని వారికి సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మధుసూధన్ రెడ్డి, మీసాల సంపత్ రావు శంకర్ కొప్పు నర్సింగ్ రావు తుట్ నరసింహ, శ్రీకాంత్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, ఆలే రమేష్ మద్దురి శ్రీనివాస్ మందపాటి శ్రీనివాస్ రెడ్డి, సాలార్ చేగురి శ్రీను, ఫయాజ్, టోనీ, ప్రవీణ్ యాదవ్ మహిళా నాయకులు సంధ్య జానకి కుర్న లక్ష్మి, లక్ష్మి తుముల లక్ష్మి మంజుల, స్వప్నా, భాగ్య, సబితా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థి కంటి పరీక్షలు చేసుకోవాలి



**శ్రీకాకుళం, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు తప్పనిసరి చేయించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి జే.చిన్నవాడు అన్నారు. జాతీయ అంధత్వ, దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా నివారణ సంస్థ సౌజన్యంతో సంతబొమ్మాలి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి జే.చిన్నవాడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏడాది కోసారి తప్పనిసరిగా కంటిపరీక్షలు చేసుకోవాలని, దృష్టిలోపం ఉన్న విద్యార్థులలో మెరుగైన చూపుకు అవసరమైన కంటి అద్దాలు సూచించి నట్లయితే తప్పనిసరిగా ప్రతినిత్యం ధరించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి.సుధీర్ మాట్లాడుతూ ముందస్తు కంటిపరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దృష్టి లోపం ఉన్నట్లయితే ముందుగానే గుర్తించి సరిచేయడం వలన శాశ్వత అంధత్వానికి గురికాకుండా కంటి చూపును కాపాడవచ్చని,విద్యార్థులు మెరుగైన కంటి చూపు కోసం సరైన వెలుతురు,గాలి ఉన్నచోట చదువుకుంటూ సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారి ఎం.ఆర్.కె. దాస్ సుమారు 200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి,13 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి ఉచిత కళ్లద్దాలకొరకు సిఫార్సు చేశారు. విద్యార్థులకు కంటి ఆరోగ్యం– సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి–2 డి అర్జునుడు,ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కె.చైతన్య, ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, తిరుపతిరావు,లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, ఎం.రాము,బి.చిన్నారావు మురళీధరరాజు విజయలక్ష్మి, రవికుమార్, ఆశ కార్యకర్తలు ఎస్ హేమలత, బి.రాజేశ్వరి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కల నెరవేరింది

### ఎస్సీ వర్గీకరణపై సుప్రీం చారిత్రాక తీర్పు: చిరుమర్తి రాజు



**కూకట్ పల్లి, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పును స్వాగతిస్తున్నామని మాదిగ యూత్ జెఏసి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చిరుమార్తి రాజు అన్నారు. గొప్ప తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేశారు. 50ఏళ్ల సుదీర్ఘ సమస్యకు నేడు పరిష్కారం లభించిందని, ఎన్నో ఏళ్ల పోరాటానికి నేడు ఫలితం లభించిందని, ఎన్నో త్యాగాలకు గౌరవం దక్కిందని తెలియచేశారు. దశాబ్దాల కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. దళితులందరకీ ఇది పండుగ రోజని, ఇంటింటా సంబురాలు జరుపుకునే రోజని పేర్కొన్నారు.

# రోడ్డు పక్కకు దూసుకెళ్లిన బస్సు



**కారేపల్లి, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** కారేపల్లి మండలం రావోజి తండా గ్రామ సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసి బస్సు మూల మలుపు వద్ద, ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ను తప్పించబోయి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. పక్కనే ఉన్న కల్వర్టును ఢీకొట్టింది. లేకుంటే బోల్తా పడి ఉండేదని స్థానికులు చెప్పారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# సుప్రీం తీర్పుపై 124 ఆల్విన్ కాలనీలో సంబరాలు




**ఆల్విన్ కాలనీ, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** మాదిగల చిరకాల కోరిక ఎస్సీ, ఎస్.టీ.ఏ.బి.సి.డి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున, తెలంగాణ రాష్ట్రంలోఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేస్తామని ప్రకటించిన సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎస్.సి.ఎస్.టీ సంఘాల నాయకులు ఎల్లమ్మ బండ పీజేఆర్ నగర్ లో గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బ్యాండు బాజాలతో నృత్యాలు చేస్తూ టపాకాయలు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.సి.ఎస్.టీ సంఘాల నాయకులు మాట్లాడుతూ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు జోహార్లు తెలియజేశారు. గత 30 సంవత్సరాలుగా ఉద్యమ పోరాటం చేసిన పలు సంఘాల నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్.సి., ఎస్.టీ సంఘాల నాయకులు ప్రసాద్, నిక్సార్,బుల్లెట్ రవి, కొత్తదొడ్డి జాన్, సి.మల్లేష్ పాలడుగు జానయ్య, గుడ్ల శ్రీనివాస్, జగదీష్, కర్నాటక రాజు, సురేష్, మహేష్, గిరి, ఆదర్శ్, సాయి, ప్రసాద్, చంద్రయ్య, చెన్నయ్య, సిద్దయ్య, సామ్యూల్, కృష్ణ, ఇంత్యాజ్, సుధాకర్, స్టీవెన్, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టించాలి



**ధర్మపురి, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బ్లాండిన ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాండిన మాట్లాడుతూ బిడ్డ జన్మించిన గంటలోపు తల్లి పాలు పట్టించాలని సూచించారు. మొదటి మూడు రోజులు వచ్చే పాలను ముర్రుపాలని,ఇవి పసుపుపచ్చ రంగులో ఉంటాయని, ఇందులో కొలెస్ట్రాల్ ఉంటాయని తెలిపారు.పుట్టిన బిడ్డకు ఇవి ఎంతో శ్రేష్టకరమని, బిడ్డ పెరుగుదలకు ఎంతో తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జయ,ఏఎన్ఎం అరుంధతి, ఆశ వర్కర్లు బత్తిని హారిక,రాధారపు లలిత,అంగన్ వాడి టీచర్లు ముత్యాల బుచ్చమ్మ,ఇంజపూరి కవిత,అయాలు సిరిపురం చంద్రకళ, ధోనిపెల్లి మౌనిక,గర్భిణి స్త్రీలు, బాలింతలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# వాహనం ఢీకొని యువకుడి మృతి



**పెబ్బేరు, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలోని బైపాస్ సమీపంలో గురువారం జాతీయ రహదారిపై తెలంగాణ మోడల్ స్కూల్ దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పెబ్బేరు పట్టణంలో చోటుచేసుకుంది.ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పెబ్బేరు పట్టణానికి చెందిన వెంకటస్వామి చిన్న కుమారుడు మధు(23) గత రెండు నెలల క్రితం నుంచి ఫోటోగ్రాఫర్ గా పని చేస్తున్నాడు. గురువారం ఉదయం శాఖాపురం గ్రామంలో ఒక ఫంక్షన్ ఫోటోలు తీయడానికి వెళ్లి తిరిగి తన బైకుపై వస్తుండగా పెబ్బేర్ మోడల్ స్కూల్ దగ్గర జాతీయ రహదారిపై వెనక నుండి ఒక గుర్తు తెలియని లారీ అతివేగంగా అతి జాగ్రత్తగా వచ్చి ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే మరణించాడు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి చంద్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పెబ్బేరు ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు.



పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి ఆర్కే నగర్ కు చెందిన దండెం రామ్ రెడ్డి ముఖ్య అనుచరుడు గాయల రాము అనారోగ్యంతో కాచిగూడ లోని సిసి ష్రాఫ్ మెమోరియల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని హాస్పిటల్ వద్దకు వెళ్లి అతన్ని పరామర్శించిన సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి రాము ఆరోగ్య పరిస్థితులను గురించి తెలుసుకొని అతనికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గాదె శేఖర్ ముదిరాజ్, గడ్డం లింగయ్య, జువ్వగాని వెంకటేష్ గౌడ్, ఉపేందర్ పాల్గొన్నారు.

*–అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్ట్ 1 (నిఘా న్యూస్):*

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



**భువనగిరి, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలను అనారోగ్య సమయంలో ఆదుకుంటున్నది అని వలిగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కంకల కిష్టయ్య అన్నారు. వలిగొండ పట్టణానికి చెందిన సముద్రాల వర్ష తండ్రి సముద్రాల సురేష్ కి 23 వేల రూపాయల చెక్కుని సీఎం సహాయక నిధి నుంచి మంజూరైన చెక్కుని గురువారం లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా క్రిష్టయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి కృషి చేస్తారని తెలిపారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు రావడానికి కృషిచేసిన స్థానిక భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు మైసోళ్ళ లక్ష్మీ నరసింహ, యువజన కాంగ్రెస్ నాయకులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్, నాగెల్లి నాగేష్, మైసోళ్ళ వెంకటేష్, ఎండి ఆజాం,కాంబోజు పాండు, సముద్రాల మహేష్ బూత్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ లో సిసి రోడ్డు వేయించిన హీరో గ్రూప్



**మోత్కూరు, ఆగస్టు 1(నిఘా న్యూస్):** మున్సిపాలిటీలోని ఇందిరానగర్ గ్రామంలోకి వెళ్లే రోడ్డుమార్గం ఇరుకుగా ఉండడంతో పబ్లిక్ కి ఇబ్బందిగా ఉండేది. వర్షాకాలంలో వర్షాలు వచ్చినప్పుడు డ్రైనేజ్ వాటర్ రోడ్డు పైకి వస్తుందని గ్రామస్తులు గురువారం శ్రీలక్ష్మీ హీరో మోటార్స్ యజమాన్యం మెట్టు మంగేష్, గణేష్ లను సంప్రదించగా, వెంటనే స్పందించి రోడ్డు వెడల్పు చేయించి సుమారు రూ.80 వేల ఖర్చుతో సీసీ రోడ్ వేయించారు. ఇందిరానగర్ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ మెట్టు బ్రదర్స్ కు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## రక్తం కొరత లేని సమాజం నిర్మించడమే లక్ష్యం

### 35వ సారి రక్తదానం చేసిన కురిమేటి నవీన్



**మోత్కూరు, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ అధ్యక్షులు కురిమేటి నవీన్ గురువారం నార్కట్ పల్లి లోని కామినేని హాస్పిటల్ లో మహిళ సూరమ్మకు కాలు విరగడం తో ఆపరేషన్ కు బి పాజిటివ్ రక్తం అవసరం ఉండడంతో స్వయంగా వెళ్లి రక్తదానం చేశారు. ఆయన రక్తదానం చేయడం 35వ సారి అని తెలిపారు. తన ప్రేరణతో మిత్రుడు కక్కిరేణి గ్రామానికి చెందిన శ్రీమన్ యాదవ్ 3వ సారి రక్తదానం చేశారన్నారు. రక్త కొరత లేని సమాజాన్ని నిర్మించడానికి మా ప్రయత్నం అంటూ 18 సం.రాలు దాటిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చుని,మనం చేస్తూ మన కుటుంబ సభ్యులతో కూడా రక్తదానం చేపియాలని కోరారు.

## ఉప్పల్ సిఐని సన్మానించిన బిఆర్ఎస్ నేతలు



**ఉప్పల్, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డిని ఉప్పల్ బిఆర్ఎస్ నాయకులు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు మాట్లాడుతూ ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ఎలక్షన్ రెడ్డి వచ్చిన తర్వాత ఉప్పల్‌లో పలు ఏరియాలలో భయభ్రాంతులను మర్చిపోయి హాయిగా ఉంటున్నారని, ప్రతి విషయంలోనూ చట్టరీత్యా చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉప్పల్ భగాయత్ లో గంజాయి బ్యాచ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఫ్రెండ్లీ పోలీస్ పోలీస్ పబ్లిక్‌తో మమేకమై ఉప్పల్ పట్టణ ప్రజలకు సేవలు అందిస్తున్నందుకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డిని అభినందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల హనుమంత్ రెడ్డి, పిల్లి నాగరాజు రాజవర్ధన్ గుప్తా గోనె అర్జున్ రెడ్డి రంగభాస్కర్ గౌడ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శిరీషకు వర్తక,వాణిజ్య సంఘాల సన్మానం



**శ్రీకాకుళం, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** వజ్రపుకొత్తూరు మండలంల వాణిజ్య కేంద్రంగా ఉన్న పూండిలో వర్తక సంఘ సభ్యులు గోవిందపురం మాజీ పి. హెచ్.సి మాజీ చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు మరియు మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ ఆధ్వర్యంలో వర్తక సంఘాల సభ్యులు అందరూ కలిసి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మెల్యేను బుధవారం రాత్రి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్తక- వాణిజ్య వ్యాపారస్తులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏనాడు వారికి ఇబ్బంది కలిగించే ఏ చిన్న పొరపాటు కూడా జరగకుండా చూస్తానన హామీ ఇచ్చారు.అలాగే పూండి వాణిజ్య కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మీ మనసుల్లో మంచి స్థానం సంపాదించుకుంటానని అన్నారు. అదే విధంగా మాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న పూండి వ్యాపారస్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే కలిసిన వారిలో సీపాన గోపి, శనాపతి మురళీ, కొంచాడ నూకరాజు, దున్న రమేష్, కెంగువ రాంబాబు, గొర్లే గణేష్, కొంచాడ ధర్మారావు, శనాపతి రమణ, కొంచాడ వెంకటరావు, కొంచాడ గోవింద, కొంచాడ శేఖర్, శనాపతి సతీష్, మాడుగుల లక్ష్మణ, ఉత్తరాల బాలరాజు గజరాజు జగది సైని బాలాజీ, రెయ్యి అప్పారావు, తంగుడు రాజు రాము, వెంకట్రావు మాస్టారు, బృందా తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# అంకెలతో కాదు ఆచరణతోనే అభివృద్ధి



## సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు

**వైరా, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో అంకెలు చూపించడం కాదని, ఆచరణలో కేటాయించిన బడ్జెట్ ఆ శాఖలకు వెంటనే బదిలీ చేసి అమలు చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ వైరా పట్టణ కమిటీ సమావేశం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ భారీగా ఉన్నా ప్రస్తుతం ఉన్న రాష్ట్ర పరిస్థితులు అనుగుణంగా విద్యా, వైద్యాం, సాగునీటి ప్రాజెక్టులకు కావలసినంత కేటాయింపులు చేయలేక పోయిందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర బడ్జెట్ సవరణ చేసి విద్యా, వైద్యానికి కేటాయింపులు పెంచాలని, అదేవిధంగా సీతారామ ప్రాజెక్టుకు ఎక్కువ నిధులను కేటాయించి పూర్తి చేయాలని అన్నారు. ఇప్పటికి జరిగిన కేటాయింపులు ప్రాజెక్టు మెయింటనెన్స్ కు సరిపోయే విదంగా ఉందని ఇంకా దుమ్ముగూడెం దగ్గర బ్యారేజీ, ప్రాజెక్టు లాకులు ఏర్పాటు చేయడానికి కావలసినన్ని బడ్జెట్ కేటాయింపు జరగలేదని అన్నారు. ఇట్లా చూస్తే సీతారామ ప్రాజెక్టు పూర్తి అవటానికి ఇంకో పదేళ్లు పడుతుందని, రైతులకు సాగునీటి ప్రాజెక్టులకు సకాలంలో నీరు రాక రాను, రాను సీజన్లలో వ్యవసాయాన్ని ప్రారంభించే పద్ధతి మారుతుందని అన్నారు. గత ప్రభుత్వం వైరా రిజర్వాయరును సాగర్ జలాలతో బ్యాలెన్స్ రిజర్వాయర్ గా చేస్తామని మాటలే తప్ప ఆచరణలో అమలు చేయలే కపోయారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వమైనా సీతారాం ప్రాజెక్టు నుండి వైరా రిజర్వాయర్ కు నీళ్ళు తీసుకొచ్చి మా కల సాకారం చేసుకుంటామని రైతులకు ఇచ్చిన హామీని ఖమ్మం జిల్లా మంత్రులు నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా మణి, బొంతు సమత, పట్టణ కమిటీ సభ్యులు హరి వెంకటేశ్వరావు, గుడిమెట్ల రజిత, సంక్రాంతి నరసయ్య, పైడిపల్లి సాంబశివరావు, రాచబంటి బత్తీరన్న, అనుమోలు రామారావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నరసింహారావు, మాడపాటి మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించింది



## మేడ్చల్ లో ఎమ్మార్పీఎస్ సంబరాలు

**మేడ్చల్, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును వెలువరించడం పట్ల మేడ్చల్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు వర్షం వ్యక్తం చేశారు. గురువారం మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి సీట్లు తినిపించుకొని సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల యువసేన అధ్యక్షుడు పరశురాం మాట్లాడుతూ 30 సంవత్సరాల దండోరా ఉద్యమం విజయ తీరాలకు చేరిందన్నారు.ఈ విజయాన్ని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అసువులు బాసిన మాదిగ అమర వీరులకు అంకితం ఇస్తున్నాంమని తెలిపారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ,ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్ వై అశోక్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బాలనర్సింహ, మాజీ మండల అధ్యక్షులు ప్రభాకర్, యాదయ్య,జిల్లా కార్యదర్శి శివకుమార్, సీనియర్ నాయకులు ఎర్ర బాలకృష్ణ, రామకృష్ణ, నర్సింగ్ రావు, శ్రీనివాస్, నర్సింగ్, భానుచందర్, మహేష్, రవి, భుజంగరావు, ఎర్ర విజయ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# లాడ్జిల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి






- **షాద్ నగర్ సిఐ విజయ్ కుమార్ హెచ్చరిక**
- **పలు లాడ్జిల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు**

**షాద్ నగర్, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని పలు లాడ్జీల్లో పోలీసులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇతర ప్రాంతాలలో బస చేసే లాడ్జీల్లోని రికార్డులను షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాంరెడ్డి, ఎస్ఐ సుశీల తదితర పోలీసు బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ లాడ్జీల్లో బస చేసే వారి వద్ద సరైన ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని, అందరి వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వవద్దన్నారు. అనుమానితుల వివరాలను వెంటనే తమకు తెలియ జేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాడ్జి కి సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు ఉదయాన్నే పోలీసులకు అందజేయాలని సూచించారు. లాడ్జిలలో ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఎలా పనిచేస్తున్నాయో పరిశీలించారు. ఎక్కడెక్కడ సిసి కెమెరాలు ఉండాలో వాటి గురించి ప్రత్యేకంగా వివరించారు. ఖచ్చితంగా సీసీ కెమెరాలు అమర్చాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా లాడ్జి నిర్వాహకులకు సిఐ పలు సూచనలు సలహాలు అందజేశారు.

## మంత్రి వర్గంలో విప్ లక్ష్మణ్ కుమార్ కు చోటు కల్పించాలి

### ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసిన డైరెక్టర్లు



**ధర్మపురి, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ పాలనలోనే మాదిగ జాతికి న్యాయం జరుగుతదని ఆర్థికంగా సామాజికంగా అనేక సంక్షేమ పథకాలు అందుతాయని ఏఎంసీ డైరెక్టర్లు కాంపెల్లి. రాజేశం, జనగామ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేగా మూడుసార్లు ఓటమి చెందినప్పటికీ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉన్నడని, ఓడిన గెలిచిన కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ఎన్నో ఒడి దొడుకులు ఎదుర్కొని పోలీసులు పెట్టిన కేసులకు ఆనాటి అధికార పార్టీ నాయకులు పెట్టిన కేసులకు వారికి అదరక బెదరక నిలబడి ఒకే జెండా అదే కాంగ్రెస్ పార్టీ జెండాను బలంగా నమ్ముకొని కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన వేసుకొని 25 సంవత్సరాలు నడక సాగించాడని తెలిపారు. మంత్రివర్గంలో ఎస్సీ మాదిగ కులానికి చెందిన ప్రభుత్వ విప్,ధర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవిలో చోటు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరారు.

## సీఎం దిష్టిబొమ్మను దహనం చేసిన బిఆర్ఎస్



**అంబర్ పేట్, ఆగస్ట్ 1 (నిఘా న్యూస్):** అసెంబ్లీలో మహిళా శాసన సభ్యుల పట్ల అనుచితంగా, అగౌరవంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ అంబర్ పేట శ్రీ రమణ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బాగ్ అంబర్ పేట్ కార్పొరేటర్ పద్మ, అంబర్ పేట్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ లు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని సీఎం డౌన్...డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ మహిళా శాసన సభ్యులను అవమానపరిచిన సీఎంకు మహిళలే తగిన బుద్ధి చెబుతారన్నారు. సీఎం అహంకారపూరిత మొండి వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. మహిళ ఎమ్మెల్యేలకు క్షమాపణలు చెప్పే వరకు సీఎంను వదలబోమన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్.శిరీష నాయకులు చెంగలి చంద్రమోహన్, భీష్మ, ఆర్కే బాబు, మోర శ్రీరాములు ముదిరాజ్, ఎర్రబోలు నరసింహారెడ్డి కనివేట నర్సింగ్ రావు, మహేందర్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ గోవింద్ అర్జున్, మిర్యాల రవీందర్, మహిళా నాయకురాలు ప్రతిభ, బండి ప్రసూణ, రమ్య, ఇర్ఫానా, సరిత, కళావతి, శారద పద్మజ తదితరులు పాల్గొన్నారు.


## ఆటో డ్రైవర్లకు పోలీసుల కౌన్సిలింగ్



**తూప్రాన్, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** ఆటో డ్రైవర్ లు తమ ఆటోలలో ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకోవద్దనీ మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని తూప్రాన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ. రంగాకృష్ణ, ఎస్ఐ. శివానందం లు అవగాహన కల్పించారు. ఆటోలు నడిపే డ్రైవర్లు మత్తు పానీయాలకు దూరంగా ఉండి తమ కుటుంబ పోషణకు దోహద పడాలన్నారు. డ్రైవర్లు కొంతమంది పరిమితికి మించి ఒక్క ఆటోలో 10 నుండి 15 మంది ప్రయాణికులను చేరవేస్తున్నారని ఇది చట్టరీత్యా నేరమన్నారు. ఎక్కువ మందితో ప్రయాణం చేస్తే ఆటో ప్రమాదానికి గురైయ్యే అవకాశాలు ఉంటాయని హెచ్చరించారు. నేటి యువత మద్యం మత్తుపదార్థాలు గంజాయి డ్రగ్స్ కు లోబడుతున్నారని వాటి వల్ల ప్రాణహాని తప్ప ఏ మేలు జరగదన్నారు. ఇప్పటినుండి మద్యం మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మన కుటుంబ పోషణను మెరుగు పరచుకోవాలని ఎస్సై సూచించారు. ఈ కౌన్సిలింగ్ లో హెడ్ కానిస్టేబుల్ ఉమర్, పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు ఉన్నారు.

## చిట్కుల్ గ్రామంలో ఘనంగా బోనాలు

### హాజరైన కాంగ్రెస్ నేత గూడెం మధుసూదన్ రెడ్డి



**పటాన్ చెరు, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ దుర్గమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్, మాజీ ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి నాగభూషణం, వీరస్వామి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నాచారం, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** నాచారం రామ్ రెడ్డి నగర్ లో 10 లక్షల రూపాయల వ్యయంతో కొత్తగా నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు గురువారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొందరలోనే రామ్ రెడ్డి నగర్ లో సిమెంట్ రోడ్లు కూడా వేయించి ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్ బి ఆర్ ఎస్ గ్రేటర్ నాయకులు సాయి జన్ శేఖర్, రమణారెడ్డి, భూపాల్ రెడ్డి, విఠల్ యాదవ్, టేకులపల్లి రామచందర్, దాసరి కర్ణ, గణేష్, చంద్రశేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, అనిల్ రామ్ రెడ్డి నగర్ కాలనీ వాసులు రామ్ రెడ్డి,మధుకర్ రెడ్డి నరసింహ మధుసూదన్ రెడ్డి అక్రమ్ ప్రకాష్ వహీద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తుళ్ళూరు భద్రయ్యకు ఘన నివాళులు



**వైరా, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సానుభూతిపరులు తుళ్లూరు భద్రయ్య(75) గురువారం తెల్లవారుజామున ఆకస్మికంగా మరణించారు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. కుమారుడు తుళ్ళూరి హనుమంతరావు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. యుటిఎఫ్ సంఘం నాయకునిగా ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. తుళ్లూరు భద్రయ్య మరణం సమాచారం తెలియగానే సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, వైరా రూరల్ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విరితోపాటు మండల కార్యదర్శివర్గ సభ్యులు బాజోజు రమణ, తూము సూధకర్, కిలారు శ్రీనివాసరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, రైతు సంఘం జిల్లా నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, ఎ.వెంకటేశ్వరరావు, ధర్మారావు, కొమ్మినేని రమేష్ తదితరులు నివాళులు అర్పించారు.

## సుప్రీం తీర్పుతో ఎమ్మార్పీఎస్ సంబరాలు



**తూప్రాన్, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ సంఘం తరఫున మందకృష్ణ మాదిగ సారథ్యంలో వేలమంది మాదిగల సుదీర్ఘ పోరాటం. ఎన్నో అవమానాలు ఎన్నో ఇబ్బందులు మాట ఇచ్చి వెనకకు తీసుకున్న రాజకీయ నాయకుల ప్రేలాప ప్రకటనలు ఇలా ఎన్నెన్నో అవమానాలను చవిచూసి పోరాడిన ఫలితమే ఏబిసిడి వర్గీకరణ ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం ఏబిసిడిల వర్గీకరణ కోసం చిత్తశుద్ధితో స్పందించింది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సంతృప్తితో స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ స్థానిక నాయకులు బస్టాండ్ ఆవరణలోగల అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద సంబరాలు చేసుకున్నారు. జై ఎమ్మార్పీఎస్ జై జై. ఎమ్మార్పీఎస్ అని నినాదాలు చేస్తూ బాణాసంచ కాల్చి విజయోత్సవరాల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు చండీ శ్రీనివాస్, చెట్లపల్లి యాదగిరి, బాలసాయి ప్రసాద్, సర్గల రాములు, స్వర్గల నరసింహులు, కిచిగారి యాదగిరి, సత్తయ్య పలువురు పాల్గొని విజయవంతం చేశారు.

## గాయత్రి పాఠశాలలో నమూనా అసెంబ్లీ




**వలిగొండ, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో గాయత్రి స్కూల్లో గురువారం నమూనా అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు. ఈ హక్కుని ప్రతి పౌరుడు వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. దీని ద్వారా విద్యార్థులకు ఎన్నికల పట్ల ఎంతో అవగాహన వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ చైర్మన్ పడమటి మురళీధర్ రెడ్డి, కొంతము బిక్షపతి, పాలకూర్ల వెంకటేశం, భీమిడి కవిత,గుండ్ల రమ పోలీస్ భరత్, లివ్విందర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం గెలిచింది





- ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం
- భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

**భువనగిరి, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** ఎస్సీ ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మక మైనదని, దింతో ఏనాటికైనా ధర్మమే గెలుస్తుందని నిరూపితమైందని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద దళిత సంఘాల నాయకుల అధ్వర్యంలో బాంబులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణ కోసం జరిగిన 30 ఏళ్ల పోరాటంలో చాలా మంది అసువుల బాశారని. నేడు సుప్రీం కోర్టులో న్యాయం గెలిచిందని. ఈ విజయం కోసం 30 ఏళ్ల నుంచి మంద కృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నారని, ఎన్ని కష్టాలు ఎదురైనా అంకిభావంతో మందకృష్ణ మాదిగ తోపాటు దళిత జాతి పోరాడిందని. వర్గీకరణ పోరాటాన్ని నీరు గార్చుందుకు యత్నించారు. అలాంటి సమయంలో ఎస్సీ వర్గీకరణకు తీర్పు ఇచ్చిన న్యాయ మూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ తీర్పుతో తెలంగాణలో 11శాతం మాదిగలకు రిజర్వేషన్ దక్కే అవకాశం ఉందని సీఎం రేవంత్ రెడ్డి కూడా అనుకులంగ నాయవాదులను ఢిల్లీ సుప్రీం కోర్ట్ కు పంపి అనుకూలంగా స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రంలో సీనియర్ మాదిగ నాయకులు బట్టు రాంచంద్రయ్య, నాగారం అంజయ్య, ఇటికెల దేవేందర్,సిరిపంగ శివలింగం,నాగారం శంకర్,పడిగేల ప్రదీప్, దర్గాయి హరిప్రసాద్, అందె నరేష్,బోల్లేపల్లి అశోక్ కళాకారులూ పాల్గొని మాదిగ అమర వీరులకు నివాళులు అర్పించారు.

# కేటీఆర్ సబితా రెడ్డిల దిష్టిబొమ్మ దహనం



**బాలాపూర్, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బడంగ్ పేట్ చౌరస్తాలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి ల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అసత్య ప్రచారాలను చేస్తూ, ఆయనను ఏకవచనంతో సంబోధిస్తూ అగౌరవస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని మోసం చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరి అధికార దాహంతో మంత్రి పదవి చేపట్టాలననే ఉద్దేశంతో బీ లో చేరారని, నేడు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద అసత్య ఆరోపణలు చేస్తున్న సబితా ఇంద్రా రెడ్డి మోసం అనే మాటకు పర్యాయ పదంగా మారిందని విమర్శించారు. పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఉన్నత మంత్రి పదవులు అనుభవించిన ఆమె కాంగ్రెస్ పార్టీ పైన బురద చల్లే ప్రయత్నం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నేనావత్ బాలు నాయక్, నాయకులు పుట్టగల్ల జగన్, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర జైహింద్, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, బాలింగని జంగయ్య, పేతుళ్ళ ఆనంద్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, సుభాన్ యాదవ్, గట్టు బాలక్రిష్ణ, అఫ్జల్, కొవ్వూరి రాకేష్, సుర్గణంటి విజయ్, కుమార్, ఐలమని, సునీత పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షునిగా షేఖ్ ఫయాజ్



### మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం: కోల్కూరి నరసింహారెడ్డి

**పటాన్ చెరు, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం పటాన్ చెరు పట్టణ అధ్యక్షునిగా షేఖ్ ఫయాజ్ నియమితులయ్యారు. కాంగ్రెస్ మైనార్టీ విభాగం సంగారెడ్డి జిల్లా చైర్మన్ మొహమ్మద్ హబీబ్ జాని ఫయాజ్ ను పట్టణ అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. గురువారం పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కోల్కూరి నరసింహారెడ్డి ఫయాజ్ ను నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని చెప్పారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిందని గుర్తు చేశారు. మాగ్ధుమ్ అహ్మద్ ను పటాన్ చెరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎస్.కే అతిక్, పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్ మోరే, పట్టణ కార్యదర్శి అబ్దుల్లా పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో కమ్యూనిటీ భవన నిర్మాణం

**నల్లకుంట, ఆగస్ట్ 1 (నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ వై. అమృత చొరవతో డివిజన్ లోని గోల్నాక వెంకటేశ్వర నగర్ లో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. వెంకటేశ్వర నగర్ బస్తీలో దాదాపు 100 చదరపు గజాల ప్రభుత్వ స్థలం ఉంది. గత కొన్ని ఏళ్లుగా ఈ స్థలం ఖాళీగా ఉండడంతో బస్తీ వాసులు ఇక్కడ కమ్యూనిటీ హాల్ ను, మహిళల కోసం కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులను కోరుతూ వస్తున్నారు. ఈ క్రమంలోనే బస్తీ వాసులు డివిజన్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి కార్పొరేటర్ వై. అమృతకు సైతం వినతి పత్రాన్ని సమర్పించారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ అమృత విషయాన్ని సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి



వెంకటేశ్వర్ నగర్ బస్తీలోని ప్రభుత్వ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని జిహెచ్ఎంసి ఉన్నతాధికారులను ఆదేశించారు. కేంద్రమంత్రి ఆదేశాలతో అధికారులు మొదటి అంతస్తు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 25 లక్షల అంచనా వేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎంపీ ఫండ్ నుండి నిధులు మంజూరైన వెంటనే వెంకటేశ్వర నగర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. అలాగే ఎంపీ నిధులతో డివిజన్ లోని నరసింహ బస్తీలో లైబ్రరీ పై రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. అదేవిధంగా డివిజన్ లోని ఎంపీ నిధులతో నల్లకుంట స్ట్రీట్ నెంబర్ 13, మాతృశ్రీ స్కూల్ ముందు ఖాళీ స్థలంలో రూ.75 లక్షలతో నూతన పార్క్ ను అభివృద్ధి చేయనున్నారు.

## మల్కాజిగిరిలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

### మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్



**మల్కాజిగిరి, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇతర మహిళా ఎమ్మెల్యేల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ మల్కాజిగిరి నియోజక వర్గం బీఆర్ఎస్ నాయకులు దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్, మీనా ఉపేందర్ రెడ్డి, జగదీష్ గౌడ్, పరశురాం రెడ్డి, మురగేష్, వెంకన్న, ఉపేందర్ రెడ్డి, రాము యాదవ్, రావుల అంజయ్య, డోలి రమేష్, ఇతర మహిళా సబ్యులు, పార్టీ సభ్యులు భారీ సంఖ్యలో హాజరు కావటం జరిగింది.

## కాంగ్రెస్ ఏర్పాటు చేసిన..

- ఉష మెహ్రా కమిషన్ ఆధారంగా సుప్రీం తీర్పు
- ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ తోనే సాధ్యమైంది
- మహిళా సహకార సంస్థ కార్పోరేషన్ చైర్పర్సన్ బంద్రు శోభరాణి



**ఎల్బీనగర్, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుని గౌరవిస్తు హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్పర్సన్ బంద్రు శోభరాణి. ఈ సందర్భంగా ఎన్నో ఏళు ్లగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ 30 ఏళ్ల తర్వాత అమలు కావడం చాలా సంతోషకరమని ఈ ఉద్యమంలో ఎంతోమంది ప్రాణ త్యాగం చేశారు వారి త్యాగఫలమే ఈ రోజు వచ్చిన వర్గీకరణ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు కాంగ్రెస్ పార్టీ విజయమని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఉషామెహ్రా కమిషన్ నివేధిక ఆధారంగానే ఈ రోజు ఏడుగురు జడ్జీలతో కూడిన ధర్మాసనం వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగిందని ఇచ్చిన వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా వెంటనే దేశంలో మొట్టమొదట తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేపడతామని వారు స్పష్టం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పింఛన్లు పంపిణీ చేసిన కమిషనర్



**విశాఖపట్నం, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** విశాఖపట్నంలోని జ్ఞానపురంలో జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఉదయం ఆరు గంటలకే లబ్ధిదారుల వద్దకు వెళ్లి అందించారు. ఈ కార్యక్రమం లో ఇతర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## అనాథాశ్రమంలో జన్మదిన వేడుకలు



**అంబర్ పేట్, ఆగస్ట్ 1 (నిఘా న్యూస్):** తెలంగాణ బిసి విద్యార్థి విభాగం నాయకుడు, అంబర్ పేట్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాజశేఖర్ గంగాపుత్ర తన జన్మదిన వేడుకలను గురువారం విద్యానగర్ టిఆర్టి క్వార్టర్స్ లోని అనాధాశ్రమంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలతో కలిసి కట్ చేసి వారికి పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ గంగపుత్ర మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలను అనాధ పిల్లల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, సాయి, ఉదయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు పనులను ప్రారంభించిన మేయర్



**బోడుప్పల్, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ద్వారక నగర్ కల్వర్టు పనులకు నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. సుమారు రూ.16 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేస్తే ఈ ప్రాంత ప్రజల రవాణా సౌకర్యం సులభంగా ఉంటుందని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ కమీషనర్ రామలింగం, డీఈ చిరంజీవి, కార్పొరేటర్లు కాటపల్లి లత రాంచంద్రారెడ్డి, సీస వెంకటేష్ గౌడ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ పొన్నం తరుణ్ గౌడ్, మాజీ ఎంపీటీసి శారద కిషన్ చారి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫక్కిర్ హరినాథ్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జి సమత యాదవ్, నాయకులు మోదుగు శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి రూరల్ మండలం ఊరందూరు ఎస్టి కాలనీ, ఏర్పేడు మండలం పాగాలి ఎస్సీ సెంటర్,శ్రీకాళహస్తి పట్టణం 32 వ వార్డు దర్గామిట్ట, తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి ఎస్టి సెంటర్ నందు పెన్షన్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు అనునిత్యం ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ తెలుగుదేశం నాయకులు సెవన్ స్టార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణపై సుప్రీం తీర్పుతో బిజెపి సంబరాలు



**ముస్తాబాద్, ఆగస్ట్ 1 (నిఘా న్యూస్):** ఎస్సీ ఎస్టీ వర్గీకరణ బిల్లుకు సుప్రీంకోర్టు ఆమోద ముద్ర వేయడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి హర్షం వ్యక్తంచేశారు.ఎస్సీ వర్గీకరణకు ఎన్నో సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసిన ముంద కృష్ణ మాదిగ కృషి పట్టుదలకు పార్లమెంటు ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ప్రధాని నరేంద్రమోడీ నిర్ణయం తీసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. మాటకు కట్టుబడి ఉన్న ప్రధానికి బిజెపి పార్టీ మండల నాయకులు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించి మాదిగ ఉపకులాల హక్కులకై ఎన్నో పోరాటాలు చేసిన ఉద్యమకారుడని కొనియాడారు. ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాలు అన్ని వర్గాల ప్రజలకు దక్కాలని కృషిచేసిన మందకృష్ణ పోరాటాన్ని గుర్తించిన ప్రధాని నరేంద్ర మోడీ వర్గీకరణకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బొల్లె హరిబాబు, సీనియర్ నాయకులు చిట్నేని శ్రీనివాస్ రావు,కస్తూరి కార్తీక్ రెడ్డి,కరేడ్ల రమేష్ రెడ్డి,కోల కృష్ణగౌడ్, గూడవేని తిరుపతి, చీకోటి మహేష్,రమేష్ గౌడ్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.


## డొక్కా సీతమ్మ స్ఫూర్తితో అన్నదానం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా సూచనలతో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తి తో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో వీర మహిళలు గాయత్రి, శారద, నిర్మల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మూడవ వారం డొక్కా సీతమ్మ గారి అన్నదాన కార్యక్రమం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసి 500 మందికి అన్నదానం నిర్వహించారు. గురువారం అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోట పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిరంజీవి చంద్ర గణేష్, వీర మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.

## పంచాయతీలల్లో.. భూ సర్వే మ్యాప్ వేయాలి

### జిల్లా కలెక్టర్ మను చౌదరి



**సిద్దిపేట, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని మర్కుక్, ములుగు, వర్గల్ మండలాల్లో ఉన్న చెరువులు, కుంటలకు సంభందించిన భూలను మరియు అక్రమ తవ్వకాలపై భద్రత చర్యల చేపట్టాలని, సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎమ్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. గురువారం సిద్దిపేట జిల్లా సమీకృత కార్యాలయా సముదాయంలోని కాన్ ఫ్రెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఇలా అన్నారు. భాగ్యనగరానికి సమీపంలో ఉన్న ఈ మండలాల చెరువు కుంటలతో పాటు ప్రభుత్వ భూములను పరిరక్షించే విదంగా మండల రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి, జిల్లా అదనపు కలెక్టర్ అధికారి సమక్షంలో భూ విస్థిరణం రికార్డులను పరిశీలించి మ్యాప్ లను సిద్ధం చెయ్యాలని భూ సర్వే అధికారులకు ఆదేశించారు. ఇట్టి సర్వే పనులను క్షేత్ర స్థాయిలో చేపట్టి పరిశీలించాలి, తదనంతరం ఆయా గ్రామా పంచాయతీలలో భూ సర్వే మ్యాప్, సర్వే నంబర్ లను గోడపై అతికించాలని, హైదరాబాద్ ఎచ్ఎండిఎ అధికారుల మార్గదర్శకాల ప్రకారం ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి వాటి భద్రత చర్యల గుర్చి చర్చించాలని అదికారులకు తెలిపారు. అధికారులందరు సమన్వయంతో ఈ భద్రత చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డిఓ బన్ సిలాల్, ఎడి ల్యాండ్ సర్వేర్ ఏడి వినయ్ కూమార్, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్, ఆయా మండల తహసీల్దార్లు, సర్వేయర్లు, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వి చౌకబారు విమర్శలు

### బిఆర్ఎస్ నిరసనలతో భగ్గుమన్న జల్పల్లి మున్సిపాలిటీ




**మహేశ్వరం, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని షాహిన నగర్ చౌరస్తాలో జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్ యంజాల జనార్ధన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డిని వ్యక్తిగత విమర్శలతో అవమానపరిచిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలుపటం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీలో జరిగిన ఘటన చాలా బాధాకరమన్నారు. ఒక ఉన్నత పదవిలో ఉండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చౌకబారు వ్యక్తిగత విమర్శలు మహిళా శాసనసభ్యుల మీద చేయడం శోచనీయమని అన్నారు. ఇందుకు రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే వ్యాఖ్యలు ఉపసంహరించుకుని సబితా ఇంద్రా రెడ్డికి క్షమాపణ చెప్పాల్సిందిగా డిమాండ్ చేస్తూ, అదేవిధంగా అసెంబ్లీ రికార్డులను తొలగించాలని స్పీకర్ ని కోరుచూ శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రితో సహా వారు మాట్లాడుతున్న భాష ప్రవర్తన మీద సభ్య సమాజం చీదరించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు బాదర్, సీనియర్ నాయకులు యంజాల జనార్ధన్, సయద్ పటేల్, ఎండి కరీం, మన్సూర్ అలీ, మన్నన్, నాగేష్, సలీం, సయ్యద్ ఆరిఫ్, మగ్దూం, సమీర్,ఎండి జావేద్, అర్జున్, హుస్సేన్, హమీద్ బిన్ సిద్ధిక్ మరియు సోషల్ మీడియా కన్వీనర్ సయ్యద్ అబ్బాస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలపై రేవంత్ వ్యాఖ్యలు దారుణం

### మేయర్ నేతృత్వంలో ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ దహనం



**మేడిపల్లి, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి పైన ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దహనానికి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మేయర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందని కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతారంటూ, ముంచుతారంటూ జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం వ్యాఖ్యలు కేవలం ఇద్దరు మహిళా ఎమ్మెల్యేల గురించి కాదని, తెలంగాణ మహిళలందర్నీ ఆయన అవమానించారని, మహిళలంటే కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిన్నచూపు ఇప్పుడు అందరికీ అర్థమైందని తెలంగాణలోని మహిళలందరికీ రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూధన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డీ బాలరాజు యాసారం శ్రీనివాస్, జగన్ రెడ్డి, జోగి రెడ్డి, కిరణ్, కైసర్ మల్లం వెంకటేష్ గౌడ్, శ్యామల నర్సింహా, శంకర్ రావు, కళ్యాణి ఇందిరా, మల్లిక పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేయాలి

- ఎస్సీ ఎస్టీ ప్రాక్సో కేసులలో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి
- జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్




**సంగారెడ్డి, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** సైబర్ నేరాల పై ప్రజలను అప్రమత్తం చేయాలని, పెండింగ్ లో ఎస్సీ ఎస్టీ పో క్సో కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేకురెలా అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో డీఎస్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కేసుల్లో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులలో ఇన్వెస్టిగేషన్ వేగవంతం చేయాలని సూచించారు. నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి భాదితులకు అండగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కేసులలో సంబంధిత పత్రాలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపీ, బాధితులకు అందవలసిన నష్టపరిహారం త్వరగా అందే విధంగా చూడాలని ఆదేశించారు. సైబర్ సైబర్ నేరస్తులను గుర్తించిన పిటి వారెంట్ ద్వారా కోర్టులో ప్రవేశపెట్టి, బాధితులు కోల్పోయిన/ హోల్డ్ చేయబడిన డబ్బు కోర్టు ద్వారా బాధితులకు రీఫండ్ అందేలా చర్యలు ఉండాలని తెలిపారు. ప్రభుత్వ నిషేధిత గుట్కా, సిగరేట్స్, గంజాయి ఇతర మాదక ద్రవ్యాలు ఎలాంటివి జిల్లా నుండి అక్రమ రవాణా జరగకుండా తరచూ వెహికిల్ చెక్కింగ్ నిర్వహించే విధంగా ఎస్ హెచ్.ఒలకు సూచించాలన్నారు. ముఖ్యంగా ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలుతీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ.ఎ.సంజీవరావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# తల్లి పాలలో వెలకట్టలేని పోషక విలువలు

### జిల్లా మాత శిశు సంరక్షణ అధికారిణి డాక్టర్.వై.పవిత్ర



**వికారాబాద్, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** తల్లి పాలలో ఉండే పోషక విలువల గుణాన్ని వెలకట్టలేనిది. అని జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారిణి డాక్టర్ వై. పవిత్ర, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ అశిత సింగ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, మహిళలకు, వైద్య సిబ్బందికి తల్లిపాల ప్రాముఖ్యతను అనుసరించి అవగాహన కల్పించడం జరిగిందని వెల్లడించారు. నవజాత శిశువు పుట్టిన వెంటనే తల్లిపాలు తప్పనిసరి పట్టించాలని సూచించారు. తద్వారా శిశువులో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. శిశువు హుషారుగా ఉంటారని తెలిపారు. శిశువు ఎదుగుదలకు తల్లిపాలు సహాయపడుతుందని స్పష్టం చేశారు. సాధారణ ప్రసవమైన, శస్త్ర చికిత్సతో ప్రస్వమైన సైతం శిశువుకు తల్లిపాలు సమృద్ధిగా అందుతాయి కావున. తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలని పునరుద్ఘటించారు. తల్లిపాలతో తల్లికి శిశువుకు మధ్య దృఢమైన అనుబంధం ఏర్పడుతుందని తెలిపారు. శిశువుకు 6 నెలల వరకు తల్లిపాలు పట్టించాలని తెలియజేశారు. 6 నెలల నుంచి శిశువుకు అదనపు ఆహారం ఇవ్వవచ్చు. అని పేర్కొన్నారు. అదేవిధంగా తల్లికి కలిగే ప్రయోజనాలు వివరించారు. శిశువుకు తల్లిపాలు పట్టించడం తో తల్లి సైతం ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తల్లికి ఆక్సిటోసిన్ విడుదల అవుతుందని చెప్పారు. ఇది గర్భాశయం సంకోచించడానికి సహాయ పడుతుందని సూచించారు. తల్లికి రక్తస్రావం కాకుండా చేస్తుంది. రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, తదితర క్యాన్సర్ వ్యాధులు రాకుండా కాపాడుతుంది అని వివరించారు. తల్లి శిశువుకు సమృద్ధిగా పాలు అందించాలంటే, తల్లి పోషక విలువలు కలిగిన ఆహారం తప్పనిసరిగా భుజించాలని స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీలు ప్రసవం అయిన తర్వాత పైన సూచించిన ఆరోగ్య అంశాలను తప్పనిసరిగా అనుసరిస్తారు అని ఆకాంక్షించారు.

# క్రొత్త ప్రభుత్వాన్ని నిందించడం తగదు

### జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్




**పెబ్బేరు, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పెబ్బేరు మండల పర్యటనలో భాగంగా గుమ్మడం, పాతపల్లి గ్రామాల్లో గల అసంపూర్తి డబల్ బెడ్ రూమ్ లను సందర్శించి ఇంకా పూర్తి కాలేదని విమర్శలు చేయడం తగదని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2021వ సంవత్సరంలో శంకుస్థాపన చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు తమ ప్రభుత్వంలో పూర్తి చేయవలసింది పోయి, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వన్ని నిందించడం తగదని,గుమ్మడం గ్రామంలో మంజూరు చేసిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులతో సంబంధిత కాంట్రాక్టర్లు డబ్బులు వసులు చేసారని,ఇలాంటి కార్యకలాపాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో జరగవని అభివృద్ధి విషయంలో సలహాలు ఇస్తే స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. లేనిపోని ఆరోపణలు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేస్తే తగిన బుద్ధి చెప్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,మాజీ సర్పంచ్ లు సురేందర్ గౌడ్,రవీందర్ నాయుడు,మండల సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి,రాములు యాదవ్, మేస్త్రి రాములు, రంగన్న యాదవ్, రాములు,బీరయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆషాడ మాస బోనాల పండగ సందర్భంగా ప్రతిష్టమైన బంధుబస్తులు ఏర్పాటు చేసి పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్న అంబర్ పేట ఇన్స్పెక్టర్ అశోక్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ నాయకులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఓబిసి సెల్ కో-ఆర్డినేటర్ రంగ ప్రదీప్ గౌడ్, బింది శశికాంత్ గౌడ్,సామ్రాట్ గౌడ్,శివారెడ్డి,సన్నీ శ్రీను తదితరులు ఇన్స్పెక్టర్ ను శాలువాతో సత్కరించారు.

*-అంబర్ పేట్, ఆగస్ట్ 1 (నిఘా న్యూస్):*

## ఇంటింటికి పెన్షన్లు అందజేసిన కలెక్టర్



**శ్రీకాళహస్తి, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం ఆమందూరు గ్రామంలోని గురువారం ఇంటింటికి వెళ్లి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు నాయకులతో కలిసి వృద్ధులు వితంతువులు వికలాంగులను వ్యక్తిగతంగా వెళ్లి, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి పెన్షన్ను అందించారు. వారి వెంట రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి గ్రామ సర్పంచ్ గుణ యాదవ్ గ్రామం చెందిన పార్టీ బీసీ పార్లమెంటు ఉపాధ్యక్షులు రాచేటి సుబ్రమణ్యం మండల పార్టీ అధ్యక్షులు పున్నారావు జడ్పిటిసి తిరుమలయ్య పార్టీ నాయకులు సారథి నవీన్ గోపి మనీ వెంకట ముని గణేష్ సాయి సుధా అధికారుల ఎంపీడీవో ఆర్ఐ తదితర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు.

## ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి

### ఎమ్మార్వో మోతిరాం



**లోకేశ్వరం, ఆగష్టు 1 (నిఘా న్యూస్):** మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని ఎమ్మార్వో మొత్తిరాం, పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని అర్లి గొడిసెర గ్రామ పంచాయతీలో వన మహోత్సవంలో లో భాగంగా గ్రామస్తులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కల పెంపకం వల్ల పర్యావరణం సమతుల్యత పెరిగి మానవ మనుగడకు ప్రాణాధారం అవుతాయని అన్నారు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్, టీఏ శారద, ఎఫ్ఎ అంజన్ రెడ్డి, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు దేవిక, సురేఖ, ఐకేపీ అధ్యక్షురాలు కావ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపల్ కు సన్మానం



**లోకేశ్వరం, ఆగష్టు 1 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి తుకారాం, నిర్మల్ ప్రభుత్వ బాయ్స్ కళాశాలకు ఎస్ భోజరాం, హిందీ మాస్టర్ నిజామాబాద్ జిల్లా మాక్లూరు జూనియర్ కళాశాలకు బదిలిపై వెళు తున్న తరుణంలో కలశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు గురువారం శాలువాతో ఘనంగా సన్మానించి చప్పట్లతో వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మాకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు విద్యార్థిని విద్యార్థులకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వినోద్ కుమార్, చిన్నయ్య, విఠల్, మహేందర్, సాయినాథ్, శ్రీధర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలి

### డిఎల్పిఓ సుదర్శన్



**లోకేశ్వరం, ఆగష్టు 1 (నిఘా న్యూస్):** మండలంలోని మన్మధ్ గ్రామాన్ని గురువారం డీఎల్పిఓ సుదర్శన్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు, గ్రామంలోని అంతర్గత రోడ్లు,పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముత్తన్న ఉపాధ్యాయులుప్రభాకర్, వాణి, కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి మాలతి,తదితరులు పాల్గొన్నారు.

## హస్త కళా ప్రదర్శనను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**పెబ్బేరు, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ప్రదర్శనను గురువారం మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత హస్తకళలకు చేయూతనిద్దాం అని అన్నారు. మన సాంప్రదాయాన్ని కాపాడుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కౌన్సిలర్లు పార్వతి మేకల సుమతి పద్మ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కోసం.. అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయండి



**కంగ్టి, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** కంగ్టి మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకు దగ్గర రైతుల కష్టాలు రెండవ విడత రుణమాఫి కావడంతో బ్యాంకు వద్ద గుంపులు గుంపులుగా రైతులు బారులు తీరారు. దీంతో బ్యాంక్ సిబ్బంది రైతులకు ఇబ్బందికరంగా మారింది. బ్యాంక్ సిబ్బందికి రైతులు ఒక్కరికి ఒక్కరు గ్రామానికి సంబంధించి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి వెంటనే సంబంధిత రుణమాఫీ ప్రక్రియని పూర్తి చేయాలని బ్యాంక్ అధికారులను కోరారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని కోరారు. వివిధ గ్రామాల నుంచి లబ్ధిదారులు బ్యాంకు వద్ద బారులు తీరారు.

## చిన్నపాటి వానలకే కురుస్తున్న పార్లమెంట్ భవనం




**న్యూ ఢిల్లీ, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** 862 కోట్లతో నిర్మించిన ఈ భవనం 2023 మే లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. సుమారు వందేళ్ళ పాత పార్లమెంటు భవనం బాలేదనే సాకుతో కొత్తగా నిర్మించిన ఈ కార్పొరేట్ బిల్డింగు. ఏడాది గడిచిందో లేదో ఇదిగో ఇలా నీరు కారుతోంది. నింగి నుంచి జల్లు పడుతుంటే, కోట్లాది రూపాయల ప్రజల సొమ్ముతో నిర్మించిన దేశ అత్యున్నత ప్రజాస్వామ్య సౌధం. ఇదిగో పై దృశ్యంలో చూయించినట్లు గుడారం మాదిరి కారుతోంది. కింద బకెట్ పెట్టి మరీ సర్దుకుంటున్న దుస్థితి నెలకొంది. ప్రచార ఆర్భాటం తప్పితే, పక్కా ప్రణాళిక పనులు లేవని దీనిని బట్టి స్పష్టంగా తెలుస్తోంది. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి స్పందిస్తూ మోదీ పాలనలో ప్రచార ఆర్భాటాలు తప్పితే ఆచరణలో అంతా డొల్ల అని ఢిల్లీ నుంచి గురువారం ఓ ప్రకటనలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పేర్కొన్నారు. ఈ బీజేపీ పాలనలో ప్రజలకు దక్కేది శూన్యమని తెలిపారు. కార్పొరేట్ కార్యాలయ హంగులు తప్పితే..పదికాలాల పాటు మన్నికయ్యేలా.. రేపటి తరాలకు ఆదర్శంగా నిలిచేలా నిర్మించాలనే ఉద్దేశమే వారికి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## పెన్షనర్ల కళ్ళలో ఆనందం

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, అగస్ట్ 1 (నిఘా న్యూస్):** నగరంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తనిఖీ చేశారు. స్కావెంజర్స్ కాలనీ, చెన్నారెడ్డి కాలనీలో లబ్దిదారులతోనేరుగా ఎమ్మెల్యే మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఉదయం 6గంటలకే నాలుగు వేల రూపాయల పెన్షన్ అందిందని మెజార్టీ లబ్దిదారులు తెలిపారు. ఒకరిద్దరికి పెన్షన్ అందలేదని ఎమ్మెల్యే దృష్టికి రాగా వెంటనే అధికారులు స్పందించి నగదు అందించారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలో 19,191 మందికి పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. వీరికి ఎనిమిది కోట్ల ముప్పయ్ లక్షలు పంపిణి చేసినట్లు ఆయన చెప్పారు. గత ప్రభుత్వం రెండు వేల నుంచి మూడు వేలకు పెంచేందుకు నాలుగేళ్లు సాగదీసిందని ఆయన విమర్శించారు. అయితే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన మొదటి నెలలోనే పెండింగ్ నెలలతో కలిపి ఇచ్చిన హామి మేరకు నాలుగు అందిస్తోందని ఆయన చెప్పారు. పేదల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహ యాదవ్, దంపూరు భాస్కర్, బిజి కృష్ణ యాదవ్, మహేష్ యాదవ్, మునిశేఖర్ రాయల్, పుష్పావతి ,కార్పోరేటర్ దూది కుమారి, జనసేన నాయకులు పొలకల మల్లిఖార్జున్, రాజా రెడ్డి, ఆకేపాటి సుభాషిణి,నైనార్ శ్రీనివాస్,బాజ్జీ ఆనంద్,రాజేష్ ఆచ్చారి, వెంకటేష్, బాలాజీ, సుధాతదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఆర్పీలు

### ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి



**తిరుపతి, అగస్ట్ 1 (నిఘా న్యూస్):** ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును ఆర్పీలు కోరారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే నివాసంలో మాతమ్మ ఆధ్వర్యంలో ఆర్పీలు ఆయనతో భేటీ అయ్యారు. తమ సమస్యలను ఎమ్మెల్యేకి చెప్పుకున్నారు. ఏడాడిలో ఆరుసార్లు ఎస్ ఎల్ ఎఫ్ లెక్కలు చూసి జనరల్ బాడీలో ఆమోదించినా తిరిగి అధికారులు లెక్కలు అడుగుతూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆర్పీలు ఫిర్యాదు చేశారు. కొంత మంది ఆర్పీల లాగిన్స్ హోల్డ్ చేశారని వీటిని పునరుద్ధరణ చేయించాలని వారు కోరారు. అలాగే మహిళా మార్ట్ లో నెల నెలా ఒక్కో ఆర్పీ యాభైవేల రూపాయల సరుకులు కొనాలని ఒత్తిడి చేస్తున్నారని సభ్యులు మాత్రం కొనుగోలుకు ఇష్టపడటం లేదని ఎమ్మెల్యేకు వివరించారు. త్వరలో మెప్మా అధికారులు.ఆర్పీలతో సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కారించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు.

# మత్తు పదార్థాలపై డివైఎఫ్ఐ పోస్టరు విడుదల




**మధిర, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అరికడదాం, సమాజాన్ని కాపాడుదాం అనే నినాదంతో యువతలో చైతన్యాన్ని నింపడానికి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మత్తు పదార్థాలపై అవగాహన పోస్టరును అవగాహన మధిర పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.మధు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మధు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు.ఒకప్పుడు కాలేజీలో ర్యాగింగ్ ఉండేదన్నారు.కంట్రోల్ చేశామన్నారు.ప్రస్తుతం డ్రగ్స్‌ను పూర్తిగా అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు.మాదక ద్రవ్యాల ప్రలోభానికి గురై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని విద్యార్థులు, యువతకు సూచించారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉందన్నారు. దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు నైపుణ్యం అవసరమని దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువతకే ఉందన్నారు. మార్పు రావాల్సింది యువతలో మార్పు తేవాల్సింది కూడా యువతే అన్నారు. దురదృష్టవశత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తెలియాడి జ్ఞానాన్ని విచక్షణను శక్తి సామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నారు. గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతుందన్నారు. యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వెయ్యాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కలిపిస్తుంది.ప్రభుత్వం కూడా మత్తు పదార్థాలను పూర్తిగా నిషేధించే విధంగా చట్టం చేయాలి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి దందా విస్తరిస్తుంది,అంతేకాదు ఖమ్మం జిల్లాలో మాదక ద్రవ్యాలు వివిధ రాష్ట్రాల సరిహద్దుల నుంచి పూర్తిగా విస్తరిస్తున్నాయి బడి పిల్లల నుంచి కాలేజీ వరకు ఈ మహమ్మారి చేరుకుంది, బడి పిల్లల నుంచి యూనివర్సిటీ దాకా రోజు కూలి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు మహమ్మారి విస్తరించిఉన్నది. పూర్తిస్థాయిలో ఈ మహమ్మారిని తరిమి కొట్టేందుకు విద్య సంస్థలలో సదస్సులు ప్రభుత్వం నిర్వహించాలని పూర్తి అవగాహన తీసుకురావాలని మాదకద్రవ్యాలు వ్యాపారం చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలని యువతను కాపాడాలని ప్రభుత్వానికి పోలీసులకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు షేక్ సైదులు, డివైఎఫ్ఐ యంగ్ ఉమెన్స్ కన్వీనర్ తెలప్రోలు మానస, టౌన్ నాయకులు ఆనంద్, నరేష్, వాడిత్య హరి, షేక్ ఖదర్, వాడపల్లి మురళి, పడకంటి మురళి, అంజి,కార్మిక సంఘం నాయకులు పల్లెకంటి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం స్వచ్ఛదనం ప్రభుత్వ లక్ష్యం

- ఆగస్టు ఐదు నుంచి 9 వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**సంగారెడ్డి, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ప్రకృతి సంరక్షణ ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టు కొందని అందుకు అనుగుణంగా ఆగస్టు 5 వ తేది నుంచి 9 తేది వరకు ప్రతి పట్టణం ప్రతి గ్రామంలో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం ప్రతి గ్రామం, పట్టణాలలో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్ ను సీఎస్ వివరించారు. పారిశుధ్యం, పచ్చదనం పెంచడమే లక్ష్యంగా పెట్టు కోని అధికారులు పనిచేయాలని పేర్కొన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కోసం ఏర్పాటు చేసిన బృందాలు క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలని సూచించారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం సక్రమంగా అమలయ్యే విధంగా జడ్పి సీఈఓ డిఆర్డిఓలు జిల్లా పంచాయతీ అధికారులు మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని తెలిపారు. భవిష్యత్తు లో సైతం గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛదనం – పచ్చదనం కొనసాగేందుకు ఇక పై ప్రతి నెలలో 3వ శనివారం స్వచ్ఛదనం – పచ్చదనం దినంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని తెలిపారు. మన గ్రామాలు పట్టణాలను పరిశుభ్రత, పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని, ప్రజలను పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమ నిర్వహణపై అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొని మాట్లాడారు .అన్ని కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, తెలియజేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జడ్పిసిఓ జానకి రామ్ రెడ్డి, పిడి డిఆర్డిఓ జ్యోతి, జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీధర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, అదనపు పీడీ డిఆర్డిఓ జంగారెడ్డి, కమిషనర్లు, పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తుమ్మిల్లలో తల్లిపాల వారోత్సవాలు

### టీబీ నోడల్ పర్సన్ జయప్రకాష్



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** పిల్లలకు బాలామృతంతో పాటుగా పౌష్టిక ఆహారం అందించినపుడే వారు ఆరోగ్యంగా ఉంటారని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ అధికారి జయప్రకాశ్ తెలిపారు. ప్రపంచ తల్లీ పాల వారోత్సవాలను పురస్కరించుకొని ఆయన రాజోలి మండల పరిధిలోని తుమ్మిల్ల గ్రామము లో ఉన్న అంగన్వాడి కేంద్రములను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల ఒకటి నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లీ పాల వారోత్సవాలు ను జరుగుతాయని ఆయన అన్నారు. పిల్లల ఎదుగుదల, వారి ఆరోగ్య బాగోగులు చూసుకుంటూ వారిని గుర్తించాలని సూచించారు. ఎదుగుదల తక్కువగా ఉన్న పిల్లలకు ప్రత్యేక పౌష్టిక ఆహారం తీసుకోవడం అవసరం ఉందని ఆయన అన్నారు. ఆంగన్ వాడి కేంద్రము ఆవరణం చుట్టూ ఉన్న చెత్త చెదారం ను తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని చెప్పారు, దోమలు రాకుండా ఉండాలంటే కిటికీలకు జాలీ అమర్చుకోవాలని ఆయన అన్నారు, గర్భిణి స్త్రీలకు శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని ఆయన అన్నారు. పిల్లలకు చదువు తో పాటుగా ఆట పాటలు నేర్పించాలని ఆయన మాట్లాడుతూ తెలిపారు, సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఆశా కార్యకర్తలు రాజేశ్వరీ, రామాలక్ష్మి, అంగన్ వాడి టీచర్లు విజయలక్ష్మి ఈశ్వరమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేద్దాం



### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్ క్రమ బద్దీకరణకై అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్యక్షతన రోడ్డు భద్రత సమావేశాన్ని గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డా. అశ్వని తానాజీ, వాకాడ తో పాటు ట్రాఫిక్ పోలీసులు, విద్యుత్తు, మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి, అగ్నిమాపక, రోడ్డు రవాణా కు చెందిన అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ముందుగా ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ అధిగమించేందుకు ప్రధానంగా వున్న సమస్యలపై ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పద్దతి అధికారులకు వివరించారు. ఇందులో ప్రధానంగా నగరంలో ఏడు ప్రదేశాల్లో పార్కింగ్ స్థలాల ఏర్పాటు, రోడ్లపై పనిచేయని కరెంటు స్థంబాల తొలగింపు,ఫుట్ పాట్ ల పై ఏర్పాటు చేసిన వ్యాపారాస్తులు ఏర్పాటు ప్రచార బోర్డులతో పాటు, నగరంలో ఇరువైకి పైగా ప్రాంతాల్లో ఫుట్ పాట్ తో ప్రధాన రోడ్లను ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారులను తొలగింపు, వ్యాపార సముదాయల్లో సెల్లారులో వ్యాపారం నిర్వహించకుండా కేవలం వాహనాల పార్కింగ్ కోసం వినయోగించేలా చర్యలు, పది ప్రధాన జంక్షన్లలో వున్న పాత సిగ్నల్స్ తొలగించడం, అదే విధంగా కొత్తగా రద్దీగా ఉంటున్న మరో తొమ్మిది జంక్షన్లలో నూతన సిగ్నల్స్ ఏర్పాటు,ప్రమాదంగా మారిన రోడ్లపై పడిన గుంటల మరమ్మత్తులు, సిగ్నల్స్ పై వున్న తీగల తొలగించాల్సిందిగా పోలీస్ కమిషనర్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ సూచించారు. పోలీస్ కమిషనర్ చేసిన సూచనలపై ఇరువురు కలెక్టర్లు స్పందిస్తూ పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను అదేశించారు. అలాగే ట్రై సిటీ ప్రధాన రోడ్డు మార్గం డివైడర్ల ఎత్తును పెంచలసిందిగా ట్రాఫిక్ పోలీసుల సూచన మేరకు డివైడర్ల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోబడుతాయని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ కోసం శ్రమించే ట్రాఫిక్ పోలీసుల సూచనల మేరకు చర్యలు చేపట్టడం ద్వారా వాహనదారులు క్షేమంగా, త్వరితగతిన వారి గమ్యస్థానాలకు చేరుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలో డీసీపీ లు రవీందర్, షేక్ సలీమా,డి టి. ఓ పుప్పాల శ్రీనివాస్, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, తిరుమల్, దేవేందర్ రెడ్డి, నందిరామ్ నాయక్, తో పాటు ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఆర్. బి, విద్యుత్తు, అగ్ని మాపక విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. క్షేత్ర స్థాయిలో ట్రాఫిక్ సమస్యలు పరిశీలించిన అధికారులు వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు హనుమకొండ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు అశోక జంక్షన్ వద్ద పార్కింగ్ స్థలం ఏర్పాటుతోపాటు, అదాలత్ జంక్షన్ లో సిగ్నల్స్ పై వున్న తీగలను పరిశీలించారు.

## భుత్వ ఆసుపత్రిలో.. ఔట్సోర్సింగ్ సిబ్బంది వేతనం పెంచాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు డిమాండ్



**అచ్చంపేట, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికుల సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు మాట్లాడాతూ కార్మిక హక్కుల చట్టం ప్రకారంగా కనీస వేతనము 26 వేల రూపాయలు ఇవ్వాలని పీఎఫ్ ఈఎస్ఐ వర్తింపచేయాలని ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రతి సంవత్సరము రెండు జతల బట్టలు చెప్పులు ఇవ్వాలని అన్నారు. హెల్త్ ఏజెన్సీ కాంట్రాక్టర్ 15 రోజులలో పీఎఫ్ డబ్బులు జమ చేస్తామని పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లిస్తామని అన్నారు.ఒకవేళ ఇచ్చిన హామీని నెరవేర్చకుంటే హాస్పిటల్ ముందే టెన్ తీసుకుని రిలే నిరాహార దీక్ష చేసి సమస్య పరిష్కారమయ్యేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం కాశమ్మ ప్రధాన కార్యదర్శిగా ఎండి ఖలీల్ ఉపాధ్యక్షులు ఎస్ చంద్రకళ ఎం బాల లింగమ్మ సహాయ కార్యదర్శులు శ్రీను హనుమంతు కోశాధికారిగా బి. శ్రీదేవి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ గిరిజన సంఘం అచ్చంపేట మండల కార్యదర్శి ఎం హరీష్ నాయక్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## మొవ్వ మండలంలో.. టూ వీలర్ యూనియన్ సమావేశం



**పామర్రు, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** కూచిపూడి నెలవారి సమావేశం అమరాన్ డిస్ట్రిబ్యూటర్ యూనియన్ సమావేశం అధ్యక్షుడు షేక్ రియాజ్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పామర్రు టు వీలర్ యూనియన్ అధ్యక్షులు పామర్తి ఆంజనేయులు కూచిపూడి మానవత స్వచ్ఛందసేవా సంస్థ అధ్యక్షులు తాళ్లూరి మోహన్ కుమార్ జ్యోతి ప్రజలచేసి ప్రారంభించారు. మొవ్వ మండలంలో ఉన్న.కూచిపూడి. పెదపూడి. కోసూరు.కాజా.నిడుమోలు మెకానిక్ సోదరులు హాజరై బిఎస్ 6 ట్రైనింగ్. జులై నెలలో ట్రైనింగ్ అయిన మెకానిక్స్ బి ఎస్ 6 సర్టిఫికెట్స్ పాటు మెకానిక్ ఐడెంటి కార్డ్స్ వీరి చేతుల మీదగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంధ్రబుల్ ప్రెసిడెంట్ పిట్టు శ్రీనివాసరావు మాట్లాడుతూ మన యూనియన్ సభ్యత్వాల్లో ను క్రమశిక్షణలోనూ ముందుండాలని బి ఎస్ సిక్స్ ట్రైనింగ్ అయిన మెకానిక్ అందరూ పాల్గొని విజయవంతం చేసి నారు ఇందులో భాగంగా యూనియన్ ఆఫీస్‌ఏర్పాటయ్యే వరకు వరకు యూనియన్ లో నెలవారి వస్తువులైన అమౌంట్ బ్యాంకులో వేసి ఆఫీస్ పూర్తయ్యే వరకు తీయరాదని యూనియన్ సభ్యులు తీర్మానించారు.

## అన్న భావు సాటే సేవలు స్ఫూర్తి దాయకం



**లోకేశ్వరం, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** మండల కేంద్రమైన లోకేశ్వరం తో పాటు ఆయా ఆయా గ్రామాల్లో పుస్పూర్ మన్మద్ సాహిత్య సామ్రాట్ అన్నా భావు సాటే సేవలు చిరస్మరణీయమని, అన్న బావు సాటే ముధోల్ నియోజకవర్గ సభ్యులు బండి ప్రశాంత్అన్నారు. అన్న భావు సాటే 104వ జయంతి సందర్భంగా భావు సాటే విగ్రహా చిత్రపటానికి నికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాలకోసం పోరాడిన గొప్ప భావు సాటే అన్నారు. సమాజం కోసం ఆయన చేసిన మంచి పనులను గుర్తు చేశారు. దేశ ప్రజల కోసం తన సాహిత్యంతో ప్రజలను జాగృతం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆ మహనీయుడి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు బండి సాయినాథ్, బండి సాయన్న, సాయన్న, అర్లకొండ సాయన్న,దేవన్న యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## గల్లా అరుణ కుమారి జన్మదిన వేడుకలు



**తిరుపతి, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** గల్లా అరుణకుమారి తన కుటుంబ సభ్యులతో కలిసి పుట్టినరోజు జరుపుకున్న సందర్భంగా తిరుపతిలో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం, టిడిపి మహిళా రాష్ట్ర నాయకురాలు వెంకట పుష్పావతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు తిరుపతి టిడిపి ఇన్ చార్జీ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ అలాగే టిడిపి మహిళా నాయకురాలు వార్డు ఇన్ చార్జీ వెంకట పుష్పావతి,స్కావెంజర్ కాలనీ నాయకురాలు రాములమ్మ, రాజేంద్ర, మునిశేఖర్ మోహన్, జగన్నాథం మిత్ర బృందం రామారావు, జ్ఞాన శేఖర్, సుబ్బు, చంద్ర, సురేష్, కృష్ణమూర్తి, కూటమి నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొని అరుణ కుమారి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.



## రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్‌చెరు, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి బుధవారం రాత్రి హైదరాబాదులోని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి గత ప్రభుత్వ హయాంలో మంజూరైన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని, రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించిన జీవోలను అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారులు గూడెం సందీప్ రెడ్డి, గూడెం సంతోష్ రెడ్డిలు సైతం సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పును రెండు రాష్ట్రాలు అమలు పరచాలి

### బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్



**బాలాపూర్, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును ఇరు తెలుగు రాష్ట్రాలు విద్య, ఉద్యోగ, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అమలుచేయాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ పేర్కొన్నారు. సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పుతో మాదిగలకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కృష్ణమాదిగ, సుప్రీం కోర్టు లకు మాదిగ సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వర్గీకరణ తీర్పుతో మాదిగలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. మంద కృష్ణమాదిగ పోరాటానికి న్యాయం జరిగిందని అన్నారు. ఈ న్యాయమైన తీర్పు కోసం మాదిగలు దశాబ్దాల పాటు పోరాటం చేస్తూ, వేచిచూసారని అన్నారు. ఈ తీర్పును బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, ఉద్యోగాలలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సుప్రీం కోర్టు తీర్పును అమలుపరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పాఠశాల కమిటీలకు ఎన్నికల నోటిఫికేషన్



**చోడవరం, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల నగార మోగింది. ఈ మేరకు చోడవరం మండల విద్యాశాఖ అధికారి కే. సింహాచలం గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. చోడవరం మండలంలో గల 42ప్రాథమిక పాఠశాలలకు 5 ప్రాథమికోన్నత పాఠశాలలకు 14 ఉన్నత పాఠశాలలు మొత్తం 61 పాఠశాలలకు, యాజమాన్య కమిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. దీని ప్రకారం ఎన్నికల జాబితా విడుదల చేశారు. ఆగస్టు 8న ఎన్నికల నిర్వహించ నున్నారు.

### గడ్డకట్టిన సిమెంట్, డస్ట్ పౌడర్‌తో

# భవనం నిర్మాణం



- పట్టించుకోని ఐటిడిఏ, గిరిజన శాఖ అధికారులు
- వైరా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కనే గిరిజన భవన్ నిర్మాణం
- ఐటీడీఏ జిల్లా అధికారులు, స్పందించాలి.
- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం

**వైరా, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** వైరా కేంద్రంలో గిరిజనుల కోసం మంజూరైన గిరిజన భవన్ కోటి 20లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం జరుగుతుంది. ఆరు సంవత్సరాల నుండి పూర్తి కాకుండా అసంపూర్తిగా పనులు జరుగుతున్నాయి. గురువారం తెలంగాణ గిరిజన సంఘం, సిపిఐ(ఎం) పార్టీ నాయకులు నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణాలు కోసం ఉపయోగిస్తున్న సిమెంటు కాలం చెల్లిన గడ్డకట్టిన సిమెంటు తోపాటు డస్టు పౌడర్ వాడకాన్ని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు సిపిఎం వైరా పట్టణ, రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, విప్పలమడక మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్ అందుబాటులో లేరు, పర్యవేక్షణ చేసే గిరిజన శాఖ, ఐటిడిఏ అధికారులు ఎవరూ లేరు. నాసిరకం పనులు చేసిన కాంట్రాక్ట్ పై చర్యలు తీసుకోవాలని, బాధ్యత వహించాల్సిన పర్యవేక్షణ అధికారి, ఐటిడిఏ గిరిజన ఇంజనీర్ కూడా లేకపోవడంతో, కాంట్రాక్టర్, అధికారులు కలిసి నాసిరకంగా పనులు చేయిస్తున్నారని వారు ఆరోపించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పిఓ), జిల్లా కలెక్టర్ స్పందించి గిరిజన భావనం నిర్మాణంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఐటీడీఏ డిఇతో ఫోన్ లో నాయకులు మాట్లాడారు. గడ్డ కట్టిన 15 సిమెంటు



బస్తాలను వాడకుండా ఉండాని వాటిని బయటికి తీయించారు. నాణ్యమైన సిమెంట్ తో పాటు నాసిరకం పనులు లేకుండా నాణ్యతగా కూడిన పనులు చేయిస్తామని, ఆయన హామీ మేరకు తిరిగి పనులు చేయటానికి నాయకులు అనుమతి ఇచ్చారు. ఐటిడిఏ అధికారుల పర్యవేక్షణలో గిరిజన భవన్ నిర్మాణం పూర్తి చేయాలని డిఇను భూక్యా వీరభద్రం కోరడంతో అయన అంగీకరించారు. నాణ్యతతో నిర్మాణం చేపట్టకపోతే ఆందోళన చేస్తామని భూక్యా వీరభద్రం హెచ్చరించారు.

### బిడ్డకు తల్లి ఇచ్చే...

# మొదటి కానుక తల్లిపాలు



- అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు
- మేడ్చల్ జిల్లాలో విస్తృత ఏర్పాట్లు

**శామీర్పేట, ఆగస్టు1 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పట్ల లో భాగంగా మేడ్చల్ జిల్లాలో విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని గ్రామ, వార్డు స్థాయిలలో తల్లిపాల విశిష్టతను విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా గురువారం సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. తల్లి పాలతో కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయాలని సంబంధిత అధికారులు, సిబ్బందికి అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు చేశారు. ఒక తల్లి తన బిడ్డకు ఇవ్వగల మొట్టమొదటి కానుక తల్లిపాలు, మొదటి ఆరు నెలల వరకు పుట్టిన పిల్లలకు కేవలం తల్లిపాలే సంపూర్ణ ఆహారం, సంపూర్ణ ఆరోగ్యం అందించడానికి తోడ్పడుతుంది అని రాధికా గుప్తా ఈ సందర్భంగా మాట్లాడారు. సి- సెక్షన్ ద్వారా పుట్టిన శిశువు మనుగడకు తల్లిపాలు పట్టించడం తప్పనిసరి అని ఆమె చెప్పారు. తల్లిపాల ప్రాముఖ్యతను చాటే పోస్టర్ సిబ్బందితో కలిసి ఆమె లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి రఘునాథ స్వామి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, జిల్లాకు సంబంధించిన సిడిపిఓలు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాఫ్ట్ బాల్ పోటీలో ప్రతిభ చాటాలి

### జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు



**కర్నూలు, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లాలో జరగనున్న 11వ రాష్ట్ర స్థాయి జూనియర్స్ సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా జట్లు ప్రతిభ చాటాలని, జిల్లా అభివృద్ధి అధికారి భూపతి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి మాట్లాడుతూ జిల్లా సాఫ్ట్ బాల్ క్రీడాకారులు వివిధ విభాగాలలో రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలో ప్రతిభను కనబరుస్తూ జాతీయ పోటీలకు ఎంపికై పథకాలు సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సాఫ్ట్ బాల్ కు సహకరిస్తానని అన్నారు. అలాగే ఈ నెల 17 నుంచి 19 వరకు శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలోను ప్రతిభను కనభరిచి పథకాలను సాధించాలని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాఫ్ట్ బాల్ సెక్రటరీ విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఉమా మహేశ్వరి కోశాధికారి ఆయన్న గౌడ్ వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్ దాదాపీర్ కళ్యాణి, మాధవి, శాంతరాజ్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ దాడులు

### లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జూనియర్ అసిస్టెంట్



**అమీన్‌పూర్, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** అమీన్ పూర్ తాహసిల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ సంతోష్, ధరణి ఆపరేటర్ అరుణ్ లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కారు. గురువారం అమీన్ పూర్ తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జూనియర్ అసిస్టెంట్ సంతోష్‌తో పాటు ధరణి ఆపరేటర్ అరుణ్ ను ఏసీబీ అధికారులకు పట్టుకున్నారు. ఎందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అమీన్ పూర్ మండలం కృష్ణారెడ్డి పేట గ్రామానికి చెందిన ఈశ్వరయ్య పేరున ఉన్న ఎకరా ఐదు గంటల భూమిని తన మేనత్త జయమ్మ పేరు మీద పౌతి మార్పిడి కోసం తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. జూనియర్ అసిస్టెంట్ సంతోష్, ధరణి ఆపరేటర్ అరుణ్ పౌతీ మార్పిడికి 30 వేల రూపాయలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటున్న జూనియర్ అసిస్టెంట్ సంతోష్ ధరణి ఆపరేటర్ అరుణ్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ వ్యవహారంలో ఇద్దరి పాత్ర పైనే కాకుండా మరో ఎవరైనా అధికారులు ఉన్నారా అనే కోణంలో ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు.

## సుప్రీం తీర్పుపై మాల మహానాడు నిరసన



**అచ్చంపేట, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పును మాల మహానాడు తరపున తీవ్రంగా ఖండిస్తూ నిరసనగా వ్యక్తం చేస్తున్నాము.గతంలో ఎస్సీ వర్గీకరణ చెల్లదని కొట్టేసిన సుప్రీంకోర్టు, అంతర్గతంగా రాష్ట్రాలకు వర్గీకరణ అభిప్రాయ అధికారం ఇవ్వటం మాలలను అణగదొక్కి విద్య ఉద్యోగ దూరం చేయడం కోసమే ఇచ్చినట్లు ఉంది. ఆ రాజ్యాధికారం ను మన పీడిత వర్గాల ద్వారా సాధించుకున్న కులోన్మాదులే, డైరెక్టగా కాకుండా సుప్రీం ద్వారా తీర్పునిప్పించారు.కాబట్టి సుప్రీంకోర్టు ఈరోజు వచ్చిన తీర్పు పున సమీక్షించాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ మాటలను వెనక్కి తీసుకోవాలి.లేని పక్షంలో క్షేత్రస్థాయి నుండి ఢిల్లీ వరకు నిరసనలు ధర్నాలు చేపట్టి సుప్రీంకోర్టును మళ్లీ ఆశ్రయిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యువకులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలి

- వివిధ కాలనీలలో సంతకాల సేకరణ
- మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు



**నాచారం, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మల్లాపూర్ మాజీ కౌన్సిలర్, చర్లపల్లి డివిజన్ బిజెపి ఇన్చార్జ్ కేశవరం ఆంజనేయులు ఆధ్వర్యంలో మల్లాపూర్, హెచ్‌బి కాలనీలలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ చర్లపల్లి జంక్షన్ ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో మల్లాపూర్ హెచ్. బి కాలనీ వాసులకు మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసే అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే రెండో విడతగా ఎంఎంటీఎస్-2 మంజూరైన నేపథ్యంలో మల్లాపూర్, హెచ్‌బి వాసులకి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈసీఐఎల్, ఎన్ ఎఫ్ సి 60 సంవత్సరాల క్రితమే ఏర్పాటయ్యాయని, మల్లాపూర్ ప్రాంతంలో నివసించే వివిధ పనులపై అనునిత్యం ప్రయాణం కొనసాగిస్తారని 70 సంవత్సరాల క్రితమే మల్లాపూర్ మీదుగా రైల్వే లైన్ వెళ్లినప్పటికిని రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయకపోవడం వల్ల మల్లాపూర్ హెచ్ బి కాలనీ వాసులు రైల్వే ప్రయాణానికి దూరమవుతున్నారని పేర్కొన్నారు.మల్లాపూర్, హెచ్ బి కాలనీ తదితర ప్రాంతాల్లో సుమారు 120 కాలనీలు వెలిసి ఉన్నాయని వివరించారు. గతంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా ఉన్న బండారు దత్తాత్రేయకు మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చినట్టు ఆంజనేయులు గుర్తు చేశారు. సంతకాల సేకరణ అనంతరం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు అందజేసినట్లు వెల్లడించారు. మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని పార్లమెంట్ లో ప్రస్తావని తీసుకురావాలని ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ కాలనీ అధ్యక్షులు నరసింహ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కటార్ల శేఖర్ బాబు, బిజెపి నాయకులు సతీష్, కాలనీవాసులు రవికుమార్, శ్రీకాంత్ రెడ్డి శ్రీను మురళి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ను ముట్టడించిన పిప్రి గ్రామస్తులు



**లోకేశ్వరం, ఆగస్టు 1 (నిఘా న్యూస్):** పోలీస్ స్టేషన్ ను పిప్రి గ్రామస్తులు ముట్టడించిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన నరేష్ గౌడ్ గతంలో గ్రామ వీడీసీ సభ్యులు తనను గ్రామ బహిష్కరణ చేశారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు. చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. విషయమై గ్రామస్తులు పోలీసు స్టేషను ముట్టడించి, ఆందోళన చేపట్టారు. ఎస్సై సక్రియా నాయక్ ఈ విషయం ముధోల్ సీఐ మల్లేష్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వారు వెంటనే పోలీసు స్టేషన్కు చేరుకొని గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సీఐతో మాట్లాడుతూ నరేష్ గౌడ్ పెట్టిన కేసు విషయం వివరించారు. ఈ క్రమంలో సీఐపై అధికారులతో కేసు విషయం మాట్లాడి గ్రామస్తులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com